# తెలుగు
# జానపద గేయగాథల్లో స్త్రీ చిత్రణ

## THE WOMAN IN TELUGU BALLADS

శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి
ఎం.ఫిల్. పట్టంకోసం సమర్పించిన
సిద్ధాంత వ్యాసం.


పరిశోధన
మూలె విజయలక్ష్మి

పర్యవేక్షణ
డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి

తెలుగు అధ్యయనశాఖ



మార్చి 1983

246320

DATA ENTRY
S V U L

SRI VENKATESWARA
UNIVERSITY LIBRARY.
Acc No 246320
Date 12-3-85
TIRUPATI

RS
894.813113
V691

Dr. P. Narasimha Reddy
Lecturer in Telugu
Dept. of Telugu Studies
Sri Venkateswara University
TIRUPATI : 517 502

This is to Certify that the dissertation entitled ' THE WOMAN IN TELUGU BALLADS ' is being submitted in partial fulfilment of the Degree of Master of Philosophy in Telugu to Sri Venkateswara University, forms the result of Research work of Kumari M. VIJAYALAKSHMI, M.A., under my guidance in the Department of Telugu Studies. This dissertation has not previously formed the basis for the award of any Degree or Diploma or other similar title to the candidate.

Tirupati

Dt: March 11 , 1985

P Narasimha Reddy
P. NARASIMHA REDDY
Research Supervisor

# కృతజ్ఞతలు

జానపద సాహిత్యంలో ఒక ముఖ్యభాగమైన '' తెలుగు జానపద గేయగాథల్లో స్త్రీ చిత్రణ '' అనే అంశంపై తెలుగు అధ్యయన శాఖలో పరిశోధించ డానికి అనుమతించి, అవకాశమిచ్చిన గురువర్యులు, పూజ్యులు ఆచార్య కి.యస్. రెడ్డి గారికి నమస్సుమాంజలులు.

పర్యవేక్షణ బాధ్యత వహించి, అడుగడుగునా అమూల్య సలహాలిచ్చి సహకరించిన సహృదయులు డా|| సాపిరెడ్డి నరసింహారెడ్డి గారికి నమస్సుమాలు.

పరిశోధనా కాలంలో సహాయ సహకారాలందించిన తెలుగు శాఖాధ్యక్షులు డా|| మద్దూరి సుబ్బారెడ్డి గారికి, డాక్టర్ కేతు విశ్వనాథరెడ్డి గారికి, తదితర ఉపాధ్యాయ బృందానికి.......

పరిశోధనాంశాన్ని వర్ణించి, తగు సలహాలిచ్చిన డా||పి.రామరాజుగారికి డా|| శ్రీమతి నాయని కృష్ణకుమారి గారికి, కృతజ్ఞతాభివందనాలు.

నా పరిశోధనకవసరమైన గ్రంథాలను అందించిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయ గ్రంథాలయ ఉద్యోగి సుబ్బణ్ణం గారికి...

శీర్షికలు దిద్దిన చిత్రకారులు పాత్రో గారికి ...

సిద్ధాంత వ్యాసాన్ని టైప్ చేసి యిచ్చిన పురుషోత్తంగారికి...

కృతజ్ఞతలు.

మూలె విజయలక్ష్మి

మూలె విజయలక్ష్మి

# విషయసూచిక

# విషయక్రమం

పుట


ప్రవేశిక : : : :

1. తెలుగు జానపద గేయగాథలు – స్త్రీ స్వరూప చిత్రణ : : 1

1.1 స్త్రీ రూపం : : : 2

1.2 స్త్రీ స్వరూపం : : : 4

1.2.1 స్త్రీల వస్త్రాలు : : : 4

1.2.1.1 చీరలు : : : 5

1.2.1.2 రవికలు : : : 8

1.2.2.1 శిరోభూషణాలు : : 12

1.2.2.2 నాసాభరణాలు : : 12

1.2.2.3 కర్ణాభరణాలు : : 13

1.2.2.4 కంఠాభరణాలు : : 14

1.2.2.5 నడుముకు ధరించే ఆభరణాలు : 17

1.2.2.6 హస్తాభరణాలు : : 17

1.2.2.7 పాదాభరణాలు : : 19

1.2.3 అలంకరణ సామగ్రి : : : 20

1.2.3.1 జోళ్ళు – చెప్పులు : : 21

1.2.3.2 నేత్రాలంకరణ : : 21

1.2.3.3 కేశాలంకరణ : : 22

1.2.3.4 మై పూతలు : : 24

1.2.3.5 దర్పణ ప్రాధాన్యం : : 24

2. తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ స్వభావ విశ్లేషణ : 26

2.1 అనుమానం : 26

2.2 ఆగ్రహం : 27

2.3 అమాయకత్వం : 28

2.4 ఆసక్తి : 29

2.5 అనురాగం : 29

2.6 అహంకారం : 29

2.7 ఆవేదన : 30

2.8 ఆశ : 30

2.9 ఈర్ష్య : 31

2.10 ఓర్పు : 32

2.11 కామం : 32

2.12 క్రూరత్వం : 33

2.13 కోపం : 34

2.14 గయ్యాళితనం : 34

2.15 ధీరత్వం : 34

2.16 తారతమ్యం : 35

2.17 త్యాగం : 35

2.18 దానం : 36

2.19 దుఃఖం 37

2.20 పక్షపాతం : 37

2.21 పౌరుషం : 38

2.22 పరిహాసం : 38

2.23 పశ్చాత్తాపం : 39

2.24 పిరికితనం : 39

2.25 పిసినారి తనం : 40

2.26 ప్రతీకారం : 40

పుట


2.27 భయం: : : : : 42

2.28 మోహం: : : : : 42

2.29 ఆసక్తి: : : : : 42

2.30 విరక్తి: : : : : 42

2.31 వినయం: : : : : 43

2.32 [illegible] హాస్యరసం : : : : 43

2.33 వీరం: : : : : 43

2.34 వైరాగ్యం : : : : 44

2.35 శాంతం: : : : : 44

2.36 సంతోషం: : : : : 44

2.37 సహాయం: : : : : 45

2.38 హావభావం: : : : : 45

2.39 ప్రకరణంలోని ముఖ్యాంశాలు : : : 46

3. తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ కుటుంబ జీవితం: : 47

3.1 తల్లి - సంతానం: : : : : 48

3.1.1 తల్లి - కొడుకు: : : : 52

3.1.2 తల్లి - కూతురు: : : : 56

3.2 ఆలు మగలు: : : : : 61

3.3 కోడలు - అత్తమామలు: : : : 67

3.4 సవతులు : : : : 75

3.5 తోటికోడళ్లు : : : : 78

3.6 కోడలు - ఆడపడుచు : : : : 80

3.7 సవతి తల్లి: : : : : 82

3.8 [illegible] : : : : 84

3.9 వదిన - మరదలు : : : : 86

3.10 పెద్దమ్మ : : : : 88

3.11 మేనత్త : : : : [illegible]

3.12 అవ్వ : : : : [illegible]

3.13 ఇరుగా పొరుగా : : : : 90

| | | |
|---|---|---|
| 4. | తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ సాంస్కృతిక జీవనం : | 92 |
| 4.1 | మతం : | 93 |
| 4.1.1 | వైష్ణవమతం | 94 |
| 4.1.2 | శైవ మతం | 94 |
| 4.1.3 | గ్రామ దేవతలు : | 96 |
| 4.1.4 | పేరంటాండ్రు : | 106 |
| 4.2 | ఆచారాలు : | 111 |
| 4.2.1 | పెండ్లి | 111 |
| 4.2.2 | పాతివ్రత్యం | 132 |
| 4.2.3 | ముత్తైదువ తనం | 134 |
| 4.2.4 | పూజలు, వ్రతాలు, నోములు | 134 |
| 4.2.5 | గారాపి తనం : | 136 |
| 4.2.6 | గర్భాదానం : | 137 |
| 4.2.7 | శ్రీమంతం : | 137 |
| 4.2.8 | ప్రసవం : | 138 |
| 4.2.9 | నామకరణం | 139 |
| 4.2.10 | వైధవ్యం | 139 |
| 4.2.11 | సహగమనం | 140 |
| 4.3 | స్త్రీల నమ్మకాలు | 140 |
| 4.3.1 | జ్యోతిష సంబంధ నమ్మకాలు | 141 |
| 4.3.2 | శకునాలు : | 141 |
| 4.3.3 | కలలు : | 142 |
| 4.3.4 | మంత్ర తంత్రాలు : | 143 |
| 4.3.5 | ఎరుక : | 145 |
| 4.4 | xxxx స్త్రీ విద్య : | 146 |
| 4.5 | కళలు : | 147 |

| | | | | పుట |
|---|---|---|---|---|
| 4.5.1 సంగీతం : | : | : | : | 147 |
| 4.5.2 నృత్యం : | : | : | : | 149 |
| 4.5.3 చిత్ర లేఖనం : | : | : | : | 149 |
| 5. తెలుగు జానపద గేయగాథలు - సంఘంలో స్త్రీ స్థానం : | | | : | 152-160 |
| ఉప సంహారం : | : | : | : | 161 |
| అనుబంధం : | : | : | : | |
| పరిశీలించిన గేయగాథలు : | : | : | : | 165 |
| ఉప యుక్త గ్రంథాలు - వ్యాసాలు : | | : | : | 167 |

# ప్రవేశిక

# ప్రవేశిక

గద్య కథనాలు, జానపద కవిత్వం, సామెతలు, పొడుపు కథలు జానపద సాహిత్యంలోని ముఖ్య విభాగాలు. జానపద సాహిత్యంలోని వివిధ ప్రక్రియలను గూర్చి పరిశోధించి డా|| బి.రామరాజు, డా|| తంగిరాల వెంకట సుబ్బారావు, డా|| శ్రీమతి నాయని కృష్ణకుమారి, డా|| ఆర్వియస్ సుందరం, డా|| యెల్దండ రఘుమారెడ్డి, డా|| చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, డా|| జి.యస్.మోహన్ మొదలైన వారు సిద్ధాంత గ్రంథాలు వెలువరించారు. తెలుగుసామెతలు-సాంఘిక జీవితం అనే గ్రంథం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉత్తమ గ్రంథ రచనగా బహుమతి తెచ్చుకున్నది. ఇది డా|| పాపిరెడ్డి నరసింహారెడ్డి రచన.

జానపద స్త్రీని గురించి ప్రత్యేకంగా పరిశీలనా గ్రంథాలు వెలువడినాయి. ఎ.మంజులక్ష్మి 'జానపద విజ్ఞానం' లో స్త్రీపాత్ర; చంద్రవల్లి 'జానపదంలో సీత ' అనే పిహెచ్.డి., సిద్ధాంతవ్యాసాలు, బి.శాంత 'తెలుగు సామెతలలో స్త్రీ చిత్రణ' అనే ఎం.ఫిల్, సిద్ధాంత వ్యాసం సమర్పించారు. జానపదసాహిత్యంలోనేకాక శిష్ట సాహిత్యంలో కూడా ' WOMAN IN CLASSICAL LITERATURE ' ' భారతంలో ద్రౌపది ' వంటి సిద్ధాంత వ్యాసాలు, 'యుగయుగాల్లో మహిళ' ' మహాభారతం - మహిళ ' అను గ్రంథాలు వెలువడినాయి.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయనశాఖలో ఎం.ఫిల్., కోర్సులో నేను చేరినప్పుడు '' తెలుగు జానపదగేయ గాథల్లో స్త్రీ చిత్రణ '' అనే అంశాన్ని సూచించినారు డా|| పి.నరసింహారెడ్డి గారు. నా ఎం.ఫిల్., సిద్ధాంత వ్యాసానికి అవసరమైన కొన్ని గేయగాథలను బి.రామరాజుగారు, టి.జి.ఆర్.ప్రసాద్ సహకరించినారు.

తెలుగు జానపదగేయగాథలు జానపదుల జీవిత విధానాన్ని, అను భూతులను, వారు పాటించే ఆచార వ్యవహారాలను, విశ్వాసాలను, మత, సాంఘిక రాజకీయ, పరిస్థితులను ప్రతిబింబించే దర్పణాలు. గేయగాథల్లో స్త్రీ జీవితానికి సంబంధించిన సమస్త విషయాలు ప్రస్తావించబడినాయి. స్త్రీ స్వరూప, స్వభావాలు, స్త్రీ కుటుంబ సభ్యులతో వ్యవహరించే తీరును, స్త్రీ సంస్కృతి, సంఘంలో ప్రతిబింబించిన స్థానం మొదలైన వాటికి సంబంధించిన సమస్త విషయాలు గేయగాథల్లో చోటుచేసుకొన్నాయి.

ఈ పరిశోధనాంశాన్ని ఐదు ప్రకరణాలుగా విభజించి పరిశీలించడం జరిగింది.

1. <u>తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ స్వరూప చిత్రణ:</u>

స్త్రీ రూపానికున్న ప్రాముఖ్యత, స్త్రీ స్వరూపానికి సంబంధించిన వస్త్ర, భూషణ, అలంకరణలను గూర్చి తెలుగు జానపదగేయగాథల ఆధారంగా వివరించడం ఈ ప్రకరణోద్దేశం.

2. <u>తెలుగు జానపదగేయగాథలు - స్త్రీ స్వభావ చిత్రణ:</u>

స్త్రీ ప్రవర్తించే తీరును, వ్యక్తిత్వము, గుణగణాలను పరిశీలించి, స్త్రీ స్వభావంలో ఉన్న వివిధగుణాలను తెలుగు జానపదగేయగాథల ఆధారంగా చర్చించడం ఈ ప్రకరణలక్ష్యం.

3. <u>తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ కుటుంబ జీవితం:</u>

స్త్రీకి కుటుంబంతో విడదీయరాని అవినాభావ సంబంధం ఉంటుంది. కుటుంబంలో తల్లి, భార్య, సవతి, అత్త, కోడలు, తోటికోడలు, ఆడపడుచు, వదిన చెల్లెన్న, అన్న మొదలైన పాత్రలు స్త్రీ నిర్వహించే విధానాన్ని గేయగాథలద్వారా వివరించడం ఈ ప్రకరణ ధ్యేయము.

4. <u>తెలుగు జానపదగేయగాథలు - స్త్రీ సాంస్కృతిక జీవనం:</u>

స్త్రీ సాంస్కృతిక జీవితానికి సంబంధించిన మతం, ఆచారాలు, నమ్మకాలు విద్య, కళలు అనే విభాగాలను గేయగాథల ఆధారంగా పరిశీలించడం ఈ ప్రకరణంలో

జరుగుతుంది.

## 3. తెలుగు జానపద గేయగాథలు - సంఘంలో స్త్రీ స్థానం:

సంఘంలో స్త్రీని గౌరవించడం, అగౌరవించడం వివిధ సందర్భాలపై ఆధారపడి ఉంటుంది. స్త్రీకి వివిధ సందర్భాల్లో లభించే గౌరవాగౌరవాలను గేయగాథలు నిరూపించే తీరు పరిశీలించడం ఈ ప్రకరణోద్దేశం.

. .

# మొదటి ప్రకరణం

## 1. తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ స్వరూపచిత్రణ

1.0 జానపద సాహిత్యంలో కథాగేయాలు ఒక ముఖ్య విభాగం. సంఘ జీవితంలోను, వ్యక్తి జీవితంలోను అనుభవంలోకి గోచరించే సత్యాలు గేయగాథల్లో ముద్రితమై ఉన్నాయి. గేయగాథలు జానపదుల జీవన సరళిని, వారి అనుభూతులను, విశ్వాసాలను, ఆచార వ్యవహారాలను, మత, సాంఘిక, రాజకీయ పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయి. సహజత్వమే వీటికి ప్రాణం. గేయగాథలు జానపద జీవితానికి దర్పణాలు. జానపదుల జీవితానికి సంబంధించిన అన్ని విషయాలతో పాటు, వ్యక్తుల స్వరూప చిత్రణ కూడా గేయగాథల్లో ఉంటుంది.

స్త్రీ స్వరూప చిత్రణ ' అనే ఈ ప్రకరణంలో స్త్రీ స్వరూపాన్ని గురించి, వస్త్రధారణ, అలంకరణని గురించిన విషయాలు పరిశీలించబడతాయి.

### 1.1 స్త్రీ రూపం:

స్త్రీకి రూపం అతి ముఖ్యమైనది. స్త్రీలు అందంగా ఉండటం సహజం తో రాణించగలుగుతారు. పురుషాకృతి సహజం ఉద్యోగవంతంగా ఉంటుంది. కాబట్టే 'రూపంతోనే స్త్రీలు, పరాక్రమం చేత పురుషులు రాణిస్తారు' అని పెద్దలు చెప్తారు. ప్రతి పురుషుడు అందమైన కన్యనే వివాహం చేసుకోవాలని ఆశిస్తాడు. వివాహం చేసుకోటానికి వధువు గుణగణాలతో పాటు అందాన్ని కూడా చూస్తారు.

1.1.1 పేరక్కి ప్రకృతి వస్తువులను చూపిస్తూ, వీరయ్య తన సౌందర్యాన్ని ఇలా వర్ణించి చెప్తారు.

' పున్నమి చంద్రుడు పోలు పతిభారుడు వీరయ్య
ముఖ్య కునకంటూను రాలగు చంద్రుడు అనాడ
కారు మేఘములలోని మెరుపు అనాడ వీరయ్య
కోకోరు మెరిసేటందు ముఖ్య వీరయ్యా
వీరు తాగిన కంఠమందు గమనము వీరయ్య
పూచిన ఆ పూల తోటి గమనము వీరయ్యా
పండుగాలు చెప్పే పల్లెలు చూసి వీరయ్యా
తామరపువ్వులో తరుణి చూసి వీరయ్యా
మామిడి పండులో మధురము చూసి వీరయ్యా
ఆసిన రామున్నను అంభుహ్య చూసి వీరయ్యా.
- వీరరామన్నకథ

ఇంత చిన్న పేర్లి వెల్లి రాముని హృదయమాలికను కాసుకుంటా!

1.1.2 స్త్రీకి సౌందర్యం అవసరానికి అవసరం. కాని ఒకోసారి స్త్రీకి అందమే శత్రువై కష్టాలకు దారితీస్తుంటుంది. అందుకు ఎరుకల నాంచారి ఉదాహరణ. అందంగా అలంకరించుకొని ఒయ్యారిగా అడవి దారిలో ఎరుక చెప్పడానికి వెళ్తున్న నాంచారిని రక్షకుడు చూసి 'అడిగినంతా ఇస్తాను - అడుగిడావద్దు

కోరినంతా ఇస్తాను - కోర్కైనా దీర్చవే

మనుగూడి మనను - పిలువకుండాగంటువా'

అని బలవంతం చేస్తాడు. నాంచారి సమయస్ఫూర్తితో తప్పించుకొంటుంది. కాని భర్త నాంచారిని అనుమానించి చంపుతాడు. (ఎరుకల నాంచారికథ) ౨)

1.1.3 బాలనాగమ్మను మాయలఫకీరు చెరపట్టడానికి ఆమె అతిలోక సౌందర్యమే కారణం. ఫకీరు అద్దమున అవలోకం అంజనమున, జపంలో మొదటే బాలనాగమ్మను చూస్తాడు. జంగం వేషంలో వెళ్లి, భిక్షమివ్వడానికి వచ్చిన బాలనాగమ్మను వశీకృతగా మార్చి నాగమూరి గుహకు కొనిపోతాడు. (బాలనాగమ్మకథ)

1.1.4 వేరొక సందర్భంలో -

'అడవిన్నమను యెవరుడు ఎత్తుగూడాడు లోకాన

అందులో సుందరి యయోమ్మెయు తప్పకూడంగ

కు తక్కిన యాడూరి తలవంపులాయను వేడవే

ఏకులమువారైనా పురుషులకండ్లు అవశ్యమై

పడుచూడే యుండారు, ఆమె జవ్వని అదువై

పుట్టినకంటను యదమో వెళ్లి పుట్టా

మంచివానమొందూ''

అని చింతించుటలో ఆశ్చర్యం లేదు. (వీరరాజమ్మ కథ)

1.1.8 అందమైన స్త్రీ సంఘంలో రాణిస్తుంది. ఆమె మాటలకు ఎదురుండదు. అది స్త్రీ అందానికి నిదర్శనం. ఈ అందం కొంతమంది స్త్రీలను నాశనం చేస్తుంది. సంఘంలోని దుష్టశక్తులు కామాంధులై కాటేస్తారు. వారి భర్తలు సందేహిస్తారు. చివరికి ఆత్మహత్యకో, హత్యకో ఆ అందాన్ని తుడిచి పెడుతుంది.

1.2 స్త్రీ స్వరూపం:

'స్త్రీ స్వరూపానికి సంబంధించిన వస్త్ర భూషణ అలంకరణలు, నైసర్గికంగానో, సాంఘికంగానో, సాంస్కృతికంగానో ఉండవచ్చు. వారివారి ఇష్టానుసరించి జుట్టు, గోళ్ళు, ధరించడం నైసర్గికం. కుంకుమబొట్టు, అంత్యమున వస్త్ర, ఒక సంప్రదాయ వేషధారణ కలిగి ఉండటం సాంఘికం. కొన్ని కులాలు కుట్టడం, కొన్ని కులాలు ఎడమవైపు వేసుకోవడం, కుడివైపు కొందరు, ఎడమవైపు కొందరు ముక్కు కోసం సంఘానికి సంబంధించినవి. ఆచారవ్యవహారానుసరించి వస్త్ర, భూషణ అలంకరణలు చేసుకోవడం సాంస్కృతికం. ముత్తైదువ తాళి, పూలు, గాజులు ధరించడం, బొట్టుపెట్టుకోవడం, విధవ తెల్లచీర కట్టుకోవడం సంస్కృతికి సంబంధించినవి[1]. స్త్రీ స్వరూపానికి సంబంధించిన విషయంలో వస్త్రధారణ, ఆభరణాలు, అలంకరణ పరిశీలన ఉంటుంది.

1.2.1 స్త్రీల వస్త్రాలు:

సాధారణంగా ఆంధ్ర స్త్రీల వస్త్రాలు చీర, రవిక. రాజకుటుంబీకులు మేలిముసుగు వేసుకుంటారు. స్త్రీకి బంగారం చీర-పట్టుచీరలు ఉన్నప్పటికీ, శుభ సందర్భాల్లో ధరిస్తారు. పట్టుచీర ప్రతిష్ఠకు ప్రతీక. అంచుపట్టు చీర, పట్టాంచుపట్టు చీర, పట్టు చీర, పట్టుధావళి, మాణిక్యాలపట్టు చీరల ప్రసక్తి జానపద గాథల్లో ఉంది.' అంచుపట్టుచీర

1. తెలుగు సామెతలు - సాంఘిక జీవనం. డా॥ సాయిరెడ్డి వరమహాలక్ష్మి, పు. 38.

ఎత్తు వేసెను '. 'పట్టాల పట్టుచీర ఎత్తు వేసెను ' (వరలక్ష్మీ హారతులు).
' ఒక పట్టు చీరమ్మా ' (ఎరుకలసాని కథ-౨). 'పచ్చపట్టుచీరలు ' (సహాయమ్మ
కథ) 'పట్టు దానికి పరిందు పమ్మయ్యా ' (తంగెళ్లమ్మకథ), 'మాంధూళి
పట్టు చీర గట్టుకొని' (ఎల్లమ్మకథ) 'మంధూళి పట్టుచీర గనుకదను దండమూల
చేరాక గట్టినాడి' (బాలనాగమ్మకథ), 'మాంధూళి పట్టుచీర మడచీర గట్టింది'
(గాంధారి కథ) అని జానపద గేయగాథల్లోని పాదాలు ఉదాహరణంగా చెప్పవచ్చు.

1.2.1.1 గేయగాథల్లోని స్త్రీల వస్త్రాలను చేసే ఊరును బట్టి, రంగును
బట్టి, తయారీనుబట్టి, ఆకారును బట్టి, అంచును బట్టి, పనిగను బట్టి, బంగారు,ముత్యాలు
మొదలైన వాటిచొప్పు బట్టి పలు విధాలుగా విభజించి, వివరించడం ఈ క్రింద జరిగింది.

అ. <u>ఊరును బట్టి</u>:

ఢిల్లీ కోకలు, నాగపురి చీర, ఎరుకట్ల చీర ఇవి. ఈ చిన్న రకాల
చీరలు ఆయా ప్రాంతాల్లో తయారగుచు ప్రసిద్ధి చెంది ఉన్నాయి. ఆ ప్రదేశాలకు
తల్లిదండ్రులుగాని, బంధువులుగాని, వెళ్ళితే ఆ చీరలు తెప్పించుకోవడానికి సాధార
ణంగా స్త్రీలు ప్రయత్నిస్తుంటారు. మాట్లాడేటప్పుడు ఢిల్లీకి వెళ్ళితే కూతురు
'ఢిల్లీ కోకలు' తెమ్మని కోరుతుంది. (బాలనాగమ్మకథ).' నాగపురి చీర పంపుతున్న
దొంగ్ర చెంచులవారి (ఎరుకల సాని కథ"). ఎరుకట్ల చీర పట్టుపుట్టం శృంగారించు
కొని (కుమార రాముని కథ) అని జానపద గేయగాథాపాదాలు పై విషయానికి
ఉదాహరణలు.

అ. <u>రంగును బట్టి:</u>

| | |
|---|---|
| బంగారి చీర / బంగారి చీర | నల్ల చీరలు |
| తెల్లచీరలు / తెల్ల చీర | పచ్చ వర్ణ చీర |
| తొగరు చీర | పసుపు చీరలు |
| ? దంతపు చీర | ముత్యవర్ణం చీర |

అవి.

పచ్చమణాలతో నేసిన చీర మనోహరంగా అందంగా ఉంటుంది. తెలుగు నల్ల చీరలు ప్రసిద్ధి. సాధారణంగా స్త్రీలు రంగు, రంగుల చీరలు ధరించడానికి ఇష్ట పడతారు. 'బంగారి చీరయును రంగు మీగడకట్టి' 'బంగారి చీర గట్టి ' (ధర్మాంగద చరిత్ర - పాము పాట ) 'తెల్లని చీరకట్టి ( సంకీర్తనలు ), 'తొగరు చీరగట్టుకొని (ధర్మాంగద చరిత్ర - పాము పాట ), 'ధగధగ మెరిసే దంతపు చీరను (కమ్మవారి పాట - పమ బాంధాలు కథ ), పదుతెల్లచీరలు, పదు నల్ల చీరలు, 'పదు పసుపు చీరలు' (సహాదేవచరిత్ర), 'పచ్చవర్ణ చీరలు కట్టించి తెమ్మన్నాడు.' 'ముత్యవర్ణచీరలు తెమ్మన్నాడు ( ఎల్లంగారి కథ ), అని జానపద గేయగాథల్లో పాఠాలు ఉదాహరణలు.

అంచులతోగాని, మొత్తం చీరతోగాని తొగరురంగుండేది తొగరుచీర.

ఆ. <u>అద్దకము బట్టి:</u>

జరీపనుల చీర, మల్లెపూలుం చీర , ఏనుగుబొమ్మల చీర అవి. చీర మీద బంగారు తీగెతోగాని, రంగు రంగుల దారాలతోగాని, సుందర ప్రకృతిని ప్రతిబింబించే బొమ్మలు, తీగెలు, పుష్పాలు, ఆకులతోక, గువ్వలు, చిలుకలు, నెమలు వంటి బొమ్మలు కూడా నేయబడి ఉంటాయి. జరీపనులు నైరుతి మొదలు ఒక డిజైను వెళ్లు. ఈ డిజైను కలిగిన చీర జరీపనుల చీర. 'జరీపనుల చీరగట్టి '

'మల్లెపూవుల చీరగట్టి ' (ధర్మాంగద చరిత్ర - పాము పాట), 'చేమంతిరేకల్ల చీర గట్టి ' (ఎరుకల నాంచారి కథ) అని గేయకథాపాదాలు ఉదాహరణలు.

ఈ. జరీనుబట్టి:

యేడుము వరహాల చీర, యేడు వరహాల చీర అని. జరీనుబట్టి చీరల నాణ్యత, ముఖ్యత ఉంటుంది. జరీదైన చీరల నాణ్యత ఎక్కువ. 'యేడుము వరహాల చీర గట్టి ' 'యేడు వరహాలు చీర గట్టి ' (సుభ్యద్రమ్మకథ) అని ఉదాహరణలు.

ఉ. అంచును బట్టి:

కరకంచు చీర/ కంకంచు చీర

కొటకొమ్మంచు చీర

తెల్లంచు చీర

బంగారు పరిగంచు పట్టు చీర

కొమ్మంచు చీర.

చీర కొంగువైపుగాని, రెండు వైపులా గాని అంచు ఉంటుంది. అంచులు రంగులు గాని, కొమ్మలుగాని అద్దబడి ఉంటాయి. అంచు చీరకు అందాన్నిస్తుంది. 'కరకంచు చీరను కొని యిచ్చింది ' 'అపుడు కంకంచు చీరైన గాని యిచ్చింది (కామమ్మకథ). 'కొమ్మంచు చీరకట్టి ' (ధర్మాంగద చరిత్ర - పాముపాట), 'తల్లికికొమ్మంచు చీరగావాలెను ', (కామమ్మకథ) 'తెల్లంచు చీరగట్టి ' (ధర్మాంగద చరిత్ర - పాము పాట) 'బంగారు పరిగంచు పట్టుచీరపుడు రాజమ్మ చేత గట్టించిరి (వీరరాజమ్మకథ) అనే కథాగేయ పాదాలు ఉదాహరణలు.

ఊ. పరిగను బట్టి, బంగారు, ముత్యాలు వంటి వాటి వాడకం బట్టి:

ముత్యాల పరిగ చీర, ముంతపరిగ చీర, ముత్యాల చీర 'ముంత పరిగ చీరగట్టి ' (ధర్మాంగద చరిత్ర - పాము పాట) 'ముత్యాల చీరగట్టి ' (పలనా

రాజు కథ ) అని ఉదాహరణలు.

ఇ. చీరల ఇతర పేర్లు:

పెం గాపు చీరలు, నార చీరలు, నారగంధనాల చీర పేర్లు ఉన్నాయి.

స్త్రీలు యుద్ధంలో శత్రువులను తప్పించి, వైరాగ్యంతో నారచీరలు ధరిస్తారు. 'నారచీరలు నాశ్య చీరుగా ధరించుంది ' (గంగామహాత్మ్యం) 'నారగంధ నాల చీర గట్టెను? ' (కాంచనగమ్మ కథ) 'పడుచుల్గాప్పుచీరలు ' (పహ్యాషమ్మ కథ ) ఉదాహరణలు.

చీర కొంగును పైటకొంగు, ముంగైపు కట్టు కొంగులుంటాయి. కట్టు కొంగు, పైట కొంగు, పైటకొంగు, ముత్యాల తెల్లపత్తికల పైట చెరగు, ముత్యాల మల్లెపైట కొంగు, బంగారు చెరుగుల పచ్చపత్తి గీరుముగ్గాల్తో ఉంది. 'కట్టు కొంగు గాజాతి మొక్కేను? ' (కామమ్మ కథ) 'పైట కొంగునైతే పదుముకు పట్టి (చీరరాజమ్మ కథ ), 'ముత్యాల పైట చెరగు పేటకలు ముద్దుగా పట్టేసి', (ఎరుకల నాంచారి కథ) '' ముత్యాల మల్లెపైట కొంగు పేటికలు, పేటికలుగా తాను చింపి ' (పడాల బాలరాజు కథ) అనే సంగతులు ఉదాహరణలు.

1.2.1.2 రవికలు:

రవికలు రంగును బట్టి, ఆకృతిని బట్టి, అద్దాలను బట్టి, అద్దాలు, రత్నాలు మొదలైనవి పొదగబడిన బట్టి నాలుగు రకాలుగా విభజించి ఈ క్రింది వివరణ జరుగుతుంది.

అ. రంగును బట్టి:

తెల్లని రవిక, నిమ్మపండ్ల రంగు రవిక, పసుపు రంగు రవిక, పచ్చరంగుల రవిక,

జానపద గేయగాథల్లోని స్త్రీలు రంగు, రంగుల రవికలు ముచ్చటతో ధరిస్తారు. 'పచ్చాకు రవిక తొడిగి' (పంచాయమ్మ కథ) 'కామమ్మకు నిమ్మపండ్లాయ రవిక గావాల్నదు, (కామమ్మ కథ), 'పీతాంబరము రవిక పెద్దగ తొడిగి' (గంగా వివాహము) 'పంచరంగుల రవిక బాగా తొడిగి దేవినాంచారి ' (ఎరుకల నాంచారి కథ) (అ) అనే కథా గేయపాదాలు ఉదాహరణలు.

అ. డిజైను బట్టి:

పాము కండికల్లరిక    రాజహంసల రవిక

మల్లెమొగ్గరవిక    పొగపువ్వు రవిక

~~[illegible]~~

జానపద స్త్రీలు ధరించే రవికలు పువ్వులు, మొగ్గలు, హంసలు, గళ్లు మొదలైన రకరకాల డిజైన్లుంటాయి. 'పాము కండికల్లరిక తొడిగి' (ఎరుకల నాంచారి కథ) 'మల్లెమొగ్గ రవిక తొడిగి' (పొగ పువ్వు రవిక తొడిగి' (ధర్మాంగద చరిత్ర – పాము పాట) అనే గేయపాదాలు ఈ విషయానికి సాక్ష్యాలు.

ఆ. ఖరీదును బట్టి:

ఐదు వరహాల రవిక, పదుము వరహాల రవిక, ఐదు వరహాల రవిక తొడిగి' 'పదుము వరహాల రవిక తొడిగి' (సన్యాసమ్మ కథ) అనే కథాగేయ పాదాలు ఉదాహరణలు.

ఇ. అద్దాలు, పూసలు, రత్నాలు పొదిగినావి బట్టి:

అద్దాలు, పూసలు, పొదిగించిన రవికలంటాన్నా, ఖరీదారు అల్లిక ఉండే రవికలన్నా మిక్కిలి ప్రీతితో స్త్రీలు ధరిస్తారు. నారవ్వకు పెండ్లికానుకగా అద్దాల రవిక దర్జీ తెచ్చాడు. మారయ్య కొలువు నుంచి వస్తూ కామమ్మకు అద్దాలరవిక

చెప్తాడు. (కామమ్మ కథ)

| | |
|---|---|
| భద్రాం కవన రచన | జాజాకో రచన |
| మనుష్యపాటం రచన | రత్నం రచన |

' అందాని కద్దాం రచన దాటిగింది కామమ్మ ' (కామమ్మ కథ) 'మనుష్యపాద రచన దాటిగి' 'రత్నం రచన దాటిగి' 'మినుముక్ రతుకాత్త పేస్ జాజాకో రచనము దాటగింది; (ధర్మాంగద చరిత్ర - పాములాట) వంటి జానపద గేయగాథాలు ఉదాహరణలుగా చెప్పవచ్చు.

కళాత్మకమైన వేరం మీద, రచనమీద, మరియ వస్తువుం మీద జానపద స్త్రీలకున్న అభిరుచిని, వారి కళాత్మాదయం వ్యక్తమవుతుంది.

1.2.2 <u>స్త్రీల ఆభరణాలు:</u>

నగలంటే స్త్రీలకు ముఖ్యంగా జానపద స్త్రీలకు ఎంతో మోజు. స్త్రీ సౌంద ర్యాన్ని ఆభరణాలు ఇనుమడింప చేస్తాయి. జానపద స్త్రీలు అనాదనుంచీ నగలు ధరి స్తారు. నగలు సాధారణంగా బంగారు లేక వెండితో, రత్నాలు, ముత్యాలు, కెంపులు, పచ్చలు, పగడాలు పొదిగినవి ఉంటాయి. వివాహ సమయంలో వధువుకు తల్లిదండ్రులిచ్చే ఆభరణాలు స్త్రీ ధనంగా వెలువడి అవుతాయి. నగలు అలంకారానికే కాక కరువు కాలాల్లో అవసరానికి కూడా ఉపయోగపడతాయి. వల్లకం గారికు వివాహ సమయంలో సుమంగా స్త్రీధనాన్ని ఇచ్చి వల్లకంటి యిస్తాడు. సందర్భంలో జ్ఞానం రాగా -

' బంగారు సొమ్ము వంత దాలయమ్ము తీసుకు
అన్నమునకు సొమ్మువంత దాలయమ్ము తీసుకు
ఇన్ని సొమ్ములింటి తీసుకుపోను లేకుపోను '

(వల్లకంగాల్ కథ)

స్త్రీకి సౌభాగ్యమంటే ఆశ. సౌభాగ్యం కోసం అయుక్తమైన పని చేయడానికి కూడా పూనుకొంటారు స్త్రీలు. భర్తను ముత్తైదువతనమిస్తామంటే ఎరుక చెప్పడానికి నిరాకరించిన నాంచారి '[illegible] నిరాకరించిన

' పసిడి గవ్వల గజ్జె గా చేయిస్తా యెరుకలి భామ
చంద్రహారము నీకు చేయిస్తనమ్మ యెరుకలాండ్రామ
నీకు ఇచ్చేవ సౌభాగ్యత చేయిస్తనమ్మా యెరుకలాండ్రామ '

అని అంటాడి వాడు చెప్పగానే, సౌభాగ్యం కొరకు ప్రాణమైనా ఎరుక చెప్పేందుకు అంగీకరిస్తుంది. పాపం, చివరకు ప్రాణమే ఇచ్చేస్తుంది. స్త్రీలకు నగలపై ఉండే మోహం ఎంత బలమైందో దీనివల్ల వ్యక్తమవుతుంది. ఎరుకల నాంచారి కథ

స్త్రీలు ధరించే ఆభరణాల్లో నాసాభరణాలు, కంఠాభరణాలు, కర్ణాభరణాలు, హస్తాభరణాలు, పాదాభరణాలు, శిరోభూషణాలు, నడుముకు ధరించే ఆభరణాలు చేరి ఉన్నాయి.

1.2.2.1 శిరోభూషణాలు:

జానపద స్త్రీలు తలకు ధరించే ఆభరణాలు ఇలా ఉన్నాయి. సూర్యవంక, సూర్యపురము, చంద్రవంక, చంద్రపురము, కెంపులు, పాపిట గొలుసులు, పాపిట బిళ్ళలు, పాపిట బొట్లు, పాపిటా చేరులు, రాగిడి రాకిడి, రత్నాలు పెట్టిన రాగిడి, పూచెక్క, గొలుసులు.

అర్ధ చంద్రాకృతిలో ఉండే చంద్రవంక వంటి శిరోభూషణం చంద్రవంక. సూర్యబింబము వంటిది సూర్యవంక. రాగిడి, పూచెక్క, జడమీద ధరిస్తారు. ఈ ఆభరణాల ప్రస్తావన ఉండే గేయగాథాపాదాలు కిందివి.

''శిరమందు శశిపువ్వు సందిటవంకలయు మంజీరాలు నొక్కిన
రాగిడియుండి (ధర్మాంగద చరిత్ర - హాముహాల)' పూర్ణపుదములు,
సందిటమణులమయపు రవముంచమరించే' (సావిత్రమ్మ కథ)' సూర్యవంకలు,
సందిటవంకలు యెమి?' (గాంధారి కథ)' హావిట బంతలు బాగుగా దిద్ది
(ధర్మాంగద చరిత్ర - హాముహాల) 'హారాలు హావిట బాళ్లు హావరుగా తీర్చి'
(శ్రీ బాలనాగి మహాత్మము), 'కాళ్ళ పసిడియందెలు ఆ శిరోభూషణాలు'
(కామమ్మ కథ) 'చెవ్వ తక్కువుగాక కావ్యగాలుపులు వుంచి'
(ధర్మాంగద చరిత్ర - హాముహాల) అని.''

1.2.2.2 <u>ఆభరణాలు:</u>

| | |
|---|---|
| నవరత్న మంయుమగు నత్తు | ముక్కుపోగు |
| ముత్యాల నత్తు/ముత్తెముపు నత్తు | ముక్కు పుడక |
| ముక్కెర / వంకరముక్కెర | రత్నాల బుకడ (పుడక) |
| ముంగారి | |

ఎడమ పక్క ముక్కుకు పెట్టుకొనేది నత్తు. పుడక కుడిపక్క పెట్టుకొందురు. బంగారంతో చేయబడిన ఆభరణానికి ముత్యాలు, రత్నాలు పొదగడం వల్ల ముత్యాల నత్తు, రత్నాల పుడక అనే పేర్లు వచ్చాయి. ముంగారి, ముక్కెర, బుక్కెర. ఈ ఆభరణాల ప్రసక్తి ఉదాహరణలుగా కొన్ని క్రిందివి.

'' నవరత్న మంయుమగు నత్తు, ముక్కున బెట్టి, ముక్కుపుడకమంయుండి ముదిమంకవంక' (ధర్మాంగద చరిత్ర - హాముహాల), 'వజ్రాలు గండి పర ముత్తెముపునత్తు' (గంగామహాత్మము), 'మూడువరుసలది ముత్యాలనత్తు' (కామమ్మ కథ), తనకు ముక్కుకుండే ముక్కెర తీసు ''సందిటేవ ముత్తెము తాటి, పార్వతి సగరంబున....వంకర ముక్కెర కొనిరి వాండ్లు దైతే, ఆముక్కు దైవ ప్రసరించినారు' (పసుల బాలరాజుకథ) 'ముక్కునముత్యమ్ముకుపోగులు'

( చిన్నమ్మ కథ ), పాలుపొంగురాళ్ల బంగరు చిలుకలు ( ధర్మాంగదచరిత్ర - పాముపాట ).

1.2.2.3 <u>కర్ణాభరణములు :</u>

గేయగాథల్లో ప్రస్తావించబడిన కర్ణాభరణాలు ఇవి.

| | |
|---|---|
| కమ్మలు / పసిడి కమ్మలు | జుంకాలు, తళుకుబావిలి |
| కర్ణపుష్పాలు | వజ్రాల బావిలి ముద్దులు |
| కుందనకమ్మలు | చెవి రేకలు |
| రావబావిలి | మద్దికాయలు |
| మిసిమి బావిలి | పుటక బావిలి. |

కుందన కమ్మలంత 'కందుమ్మెకు కర్ణభూషణము' అని అలంకారములో ప్రసిద్ధమైనది. బావిలీలు, చెవిరేకలు స్త్రీలు కాకపోయిన ధరిస్తారు.

'కమ్మలుగాను రవలతో కర్ణపుష్పాలుగా దాల్చి ముద్దులును, జుమికీలును దిద్దినట్లుండి' (ధర్మాంగద చరిత్ర - పాముపాట ),'పసిడి కమ్మలు మెరుం బాగుగా పెట్టుకొని ( గంగావివాహము )'కుందన కుమ్మలు దూగగ' (కుమార రాముని కథ), ' కుందన కమ్మలు యమునా' (గాంధారి కథ) ' రావబావిలీలు కాంత మెరయుచు నుండి, పుటక బావిలీలు పొంకమొందుచుండగాను' ' మిసిమి బావిలీ మిన్నగ మెరయుచుండి, వజ్రాల బావిలీ మెరుగాదిద్ది' 'మద్దికాయలతో పెట్టి' 'తళుకుబావిలీలు తగులుకొనియుండగా ' (ధర్మాంగద చరిత్ర - పాముపాట ) చెవరి రేకలా వేసి ( గాంధారి కథ ), అని గేయకథాభాగాలు ఉదాహరణలు.

### 1.2.2.4 కంఠాభరణాలు:

కథాగేయాల్లో స్త్రీలు ధరించే కంఠాభరణాల స్వరూపాన్ని బట్టి హారాలు, పేరులు, తాళాలు, దండలు, బిరుదు, సరము, పూసలుగా విభజించడం జరిగింది.

అ. హారాలు:

| | |
|---|---|
| చంద్రహారాలు | ముత్యాలహారములు |
| నవరత్నహారాలు | రత్నాలహారములు |
| పూవుం హారము | |

చంద్రహారాలన్నుడు వెలియమెడలో వేసి (సారంగధర చరిత్ర-పాములవారు) 'చంద్రహారములు ధరియించినాది' (సామ్రాజ్యమ్మ కథ), నవరత్నహారాలు వాటి మెడలో వేసి, (సారంగధర చరిత్ర - పాములవారు), 'పూవుం హారము తెంపివేసి' (కుమార రాముని కథ), 'ముత్యాలహారములు మురాంటి వెల్లమగా' (పల్లెరంగాప్ కథ), 'ముత్యాలహారములు మెరయుచు మెరిసిత్తు వదినేగా' (సారంగధర చరిత్ర - పాములవారు) 'రత్నాల హారములు రంగైన పరులు' (సారంగధర చరిత్ర - పాములవారు) అనే గేయగాథాపాదాలు ఇందుకు ఉదాహరణలు

అ. పేరులు:

| | |
|---|---|
| కంటెపేరులు | ముత్యాల పేరులు |
| గింకసరి పేరులు | మొహారి పేరు |
| గింక పేరులు | వంక పేరులు |
| గుండ్ల పేరులు | వరహాల పేరులు |
| వజ్రపూరం పేరు | శంకు పూసల పేర్లు. |
| పచ్చ పేరులు | |

'చిలుకపేరులు, కంటెపేరులును, చంద్రహారంబులు కంఠమున ధరియించి' (సామ్రాజ్యమ్మ కథ), 'గింకసరిపేరులు కలికి మెడవేసె' (సారంగధర చరిత్ర - పాములవారు), 'గుండ్లపేరులు తెంపివేసి' (కుమారరాముని కథ).

'ముత్యాల పేరులును, పంచహారములు ' గిలకపేరులు, వంకపేరులును'
(సుభాష్యమ్మ కథ), గిలక పేరులు, పలక పేరుల మరింత "ముత్యాలపేరు
మేనుగా' (సుభాష్యమ్మ కథ), 'ముత్యాల హారములు, మొహరీపేరును వేయి
లక్షల విలువ పుంజీలు గాదుమిక (గంగావివాహము) 'వరహాలపేరును మెడనిండా'
'శంఖు పూసల పేర్లు పాంచముగ వేసి' (సర్వాంగద చరిత్ర - పాముపాట)
'రుద్రాక్షపేరులు రూఢిగా ధరియించి (సర్వాంగద చరిత్ర - పాముపాట) అనేవి
ఉదాహరణలు.

౨. <u>తాళి:</u>

చింతాకుతాళి, పులిగోరుపతకము
ఆ ఐదుపత్రాల విలుక రూపేర్పరచిన పతకం.

'చింతకు తాళి ' 'చింతలు తాళాలు చిహ్నాలు మెడనుండి ' 'పులిగోరు పదకంబు
పాంచికి ధరియించి ' (సర్వాంగద చరిత్ర - పాముపాట) అనే గేయభాగా
భాగాలు ఉదాహరణలు.

౩. <u>కిరుడు:</u>

బంగారు కిరుడు బంగారు కిరుడు
బంగారు కిరుడుతోన బంతులాడింది '

బంగారు కిరుటాలు ధరియించినారాయి' (సుభాష్యమ్మకథ) అనేవి ఉదాహరణలు.

౪. <u>హారము:</u>

చంద్రహారము
నానావిధములైన మణులతో కూర్చిన హారంచంద్రహారం.

'మెడనిండు వరహాల చంద్రహారముతోటి' (కామమ్మ కథ).
'చంద్రహారము చేను ' (కుమారరాముని కథ) అనే గేయభాగాలుఉదాహరణ

ఊ. <u>పూసలు</u>:

బంగారు గోధుమ పూసలు, నల్లపూసలు

నల్లపూసలు ముత్యములు మాత్రమే ధరిస్తారు.

'గొంతుకు బంగారు గోధుమ పూసలున్న', (నల్లబంగారి కథ)
' ముప్పది మూరల నల్లపూసలు ఎక్క రేవున బెంచి పోసిరే ' అను పాదం బాలనాగమ్మ కథలోనిది.

ఋ. <u>దండలు</u>:

అర్ది పూసల దండ, దండలు, నల్లపూసల దండ, ఏకులదండ,
'దండలో తారాలు దండలో బిరుసు తగిలించి ' (సూర్యనమ్మ కథ) అర్దిపూసల దండ చెగి వేలాడ్లు ' (కామమ్మ కథ) 'నల్లపూసల దండ నాతి మెడలో వేసి ' (ధర్మాంగద చరిత్ర - పాముల పాట), 'ఏకుల దండ మెడను వేసి భామ' ' ఏకుల దండలు మెడను వేసితొలి ' (కన్యవారి పాట - పసల బాలరాజు కథ) అను గేయకథాభాగాలు పై చెప్పిన ఆభరణాల ప్రసక్తి ఉండే ఉదాహరణలు.

ౠ. <u>ఇతర కంఠాభరణాలు</u>:

| | |
|---|---|
| అట్టికలు | హారము |
| గుండ్లపేర | రుద్రాక్షలు. |
| జీగ | |

'మెడకు మంచి అట్టికలు వేసిరి ' (ధర్మాంగద చరిత్ర - పాముపాట)'గుండ్లపేర దీసను' (కుమార రాముని కథ), 'తెల్లని కంఠమున జీగ దాల్చుమగ' (గంగా వివాహము),'మెళ్లోను ఒక హారము తిరుగుతున్నది ' (కామమ్మకథ) 'మెడను రుద్రాక్షలు తగులుకొను తాళ్ళు' (గంగావివాహము) అనేవి పై ఆభరణాల ప్రసక్తి ఉండే కథాగేయభాగాలు.

1.2.2.5 <u>నడుమునకు ధరించే ఆభరణాలు:</u>

గేయగాథల్లో స్త్రీలు నడుమునకు ధరించే ఆభరణాలు ఇవి -

| | |
|---|---|
| వడ్డాణము | బంగారు మొలతాడు |
| బంగారు వడ్డాణము | వజ్రాలు దిద్దిన పట్టుతాళ్ళు |
| పసిడి వడ్డాణము | మొలనేరు. |
| చిలుక యొడ్డాణము | |
| డాబు | |
| గజ్జెల వడ్డాణము | |

'నడుమునకు గురుతైన యొడ్డాణము అమరించి ' నడుమునకు బంగారు వడ్డాణమును ' (సుభాషమ్మ కథ), నడుము యొడ్డాణము దాపగ '(కుమారరాముని కథ), 'సింహామధ్యమున నడుము విప్పారు నడుమునకు వడ్డాణముంచిరి ' (ధర్మాంగద చరిత్ర - పాముపాట), 'నడుము దాబుదారితో బిగ్గ ' (పసుల బాల రాజు కథ), 'గజ్జెల వడ్డాణము ఘల్లుఘల్లున ధరియించెద' (గాంధారి కథ) 'గజ్జెల యొడ్డాణం ఘల్లున ధరియించావె ' (కుమారరాముని కథ).

'బంగారు మొలతాడు వరహాల మొలతాడు వేరు వెండి మురుగులు' (గంగావివాహము) వజ్రాలు దిద్దిన పట్టుతాళ్ళందరపుడు విస్మయంబది మొలకు మిన్నమీరకను' (ధర్మాంగద చరిత్ర - పాముపాట) అనే గేయగాథాపాదాలు ఉదాహరణలు.

1.2.2.6 <u>పాదాభరణాలు:</u>

కథాగేయాల్లో కనిపించే పాదాభరణాలు ఈ క్రిందివి:

అ. ముంగాళ్ళకు ధరించేవి,

ఆ. వేళ్ళకు ధరించేవి అని రెండు విధాలు.

౪. <u>ముంజేతికి ధరించేవి:</u>

| | |
|---|---|
| చేమపూవుం కడియము | వల్లగాజులు |
| పగడాల కడియాలు | పేరాలు/పేరాలగాజులు |
| వజ్రాల కడియాలు | ఎకేలు / ఎకేలు |
| బంగారు కడియాలు/కనక కడియాలు | మురుగులు |
| ఒయారదండ కడియాలు | మురిడీలు |
| కంకణాలు | బాజీబందువులు. |
| గాజులు | |
| గొలుసులు | |

బోలుగా లావుగా ఉండేవి కడియాలు. పలుచగా రేకులా వెడల్పైన గాజులా వుండేవి కంకణాలు. బంగారు లో తెంచుండే పగడాలు, వజ్రాలు పొదగబడి నవి పగడాల కడియాలు, వజ్రాల కడియాలు. ఈ కడియాలపై రకరకాల పూవులు చెక్కబడి ఉంటాయి. ఎకేలు మణికట్టుపై ధరించే ఆభరణం. మురుగులు, మురిడీలు ముంజేతికి ధరిస్తారు. బాజీబందువులు, వంకీ కడియాలు ఒకటే. గాజులు ముత్తయిదువ తనానికి ఒక చిహ్నం. పై ఆభరణాల ప్రస్తావన ఉండే గేయకథాభాగాలు ఈ క్రిందివి.

'చేచేమపూవుం కడియం తళతళమన్నది' (కుమార రాముకథ). 'మా గత ప్రమ్మటికడియము కుదుర బెట్టి' (గాంధారి కథ), 'కనక కడియాలు వడిదారిం'ఎ ఎక్కువెట్టి' (పలనాటి బాలరాజు కథ), 'కరకడియములును, మంచిగాజులును తాటిగిరి చిహ్నరి చేయుటకు' 'బాజీ బందువులు, మంచి బాకయిన యమారదండ కడియా లు బెట్టిరి' 'హస్తకంకణాలు ఇపుడు ఘల్లున మోగెను' (ధర్మాంగద చరిత్ర ఇతాము పాట), 'కరకంకణాదులు ఘల్లుఘల్లుమనంగ' (గంగా వివాహము), 'చేతిగాజులు

జిల్లి వాతుంది ' (కామమ్మ కథ) 'ఘల్లు ఘల్లుమని గాజులు మోగింపంగ'
'పగ పగ మెరిసెడి వేరాం గాజులు ' (తమ్మువారి పణతి - వనం కాంతారావుకథ).
'కుదిటి వేలాలు జిల్లి వాతుంది ' (కామమ్మ కథ) 'మురుగులు, గొలుసులు,
మురిడిలు, వాళ్లీలు మనికకు కెల్లిరి హామునేస్తమువ ' (ధర్మాంగద చరిత్ర - పాము
పాట) 'కాశీందువులు దేవము ' (కుమార రాముని కథ).

ఆ. వేళ్లకు ధరించేవి:

ఉంగరములు
బటువులు
ముద్దుటుంగరము.

వేళ్లకి ధరించే ఉంగరం వంటి ఆభరణం బటువు. 'నేల తాయుల వంటి వేళ్లకు బటువు అమరించి ' 'బటువు ఉంగరముతో వేళ్లకుండెనుగా ' (సహాపనమ్మకథ). 'అభరణ సూచనములెన్నియును ధరించి, ముత్యాల హారము ముద్దుటుంగరము ' (శ్రీబాలాంగారి వివాహము) అని ఉదాహరణములు.

1.2.2.7 పాదాభరణాలు:

జానపద గేయగాథల్లో[4] కనిపించే పాదాభరణాలు ఇవి.

ఆ. పాదాలకు:

| | |
|---|---|
| కడియాలు, | వెండి అందెలు/ అందెలు |
| కమ్మగొలుసులు | మువ్వలు |
| గజ్జెలు | పాంజీలు/పాంజీబ్ |
| గజ్జెందెలు | పాంజాబ్ (పావడాబ్) |

ఆ. పాదాల వేళ్ళకు:

| | |
|---|---|
| ఉంగరాలు | కనక పిల్లెండ్లు / పిల్లెలు |
| కంచుమెట్టెలు | చిటికెన వాద్దులు |
| మెట్టెలు / వెండి మెట్టెలు | మట్లు |

ఈ ఆభరణాల ప్రస్తావన ఉండే గేయకథాభాగాలు ఈ క్రింది - 'కాళ్లకి కడియాల అందె రవమువ్వ పెంటుము ; వెండి గొలుసులు, కమ్మ గొలుసులు అమర్చెను' (సహాయమ్మ కథ), 'వెండిముండెలు ఘల్లుఘల్లుమనగా' కడియములు మెరమెరయుచుండగా ' (కాంభోజరాజు కథ), 'కాళ్లయందెలు ఘల్లు ఘల్లు మనగాను , 'గజ్జెలును, మువ్వలును ఘల్లు,ఘల్లున మోగ్గుచుప్పాడెడ రీతి ' 'పాదాలాభరణములు పొందుగ పాదగ అందెలును మువ్వలును అమర దాల్చి రిగా ' (ధర్మాంగద చరిత్ర - పాముల పాట), పాంజేబులు పావడాలే, చిటికెన వాద్దు యెపు; పిల్లెండ్లు ఆకు పాంకోళ్లను ధరియించి' (గాంధారి కథ), 'కాళ్ల కడియములును, కమ్మగొలుసు, పిల్లెలు, వేళ్ళ ఉంగరములు వెండి గొలుసు' (సహాయమ్మ కథ), వేళ్లకును మట్టెలును పిల్లెలు వెండి మెట్టెలిట్టి గజ్జె కట్టిరి కాళ్ల కందును' (ధర్మాంగద చరిత్ర - పాములపాట) 'కాళ్లమట్టెలు, పిల్లెలు, పాంజేబ్' (గంగా విలాసము) అనేవి.

సాధారణంగా పాదాభరణాలు వెండితో చేస్తారు. గజ్జె, గొలుసులనే పాంజేబులంటారు. పాదాలకు ధరించే వంకర కడియంపాపడం. ఉంగరాల్లాంటి మెట్టెలు పెండ్లి అయిన స్త్రీలు పాదంలో రెండో వేలికి ధరిస్తారు. కాలి చిటికెనవేలికి చిటికెన వాద్దులు ధరిస్తారు. పెండ్లి అయిన స్త్రీలు కాలి నాల్గవ వేలికి వెండి ఉంగరాల్లాంటి పిల్లాయిలు ధరిస్తారు.

1.2.3 అలంకరణ సామగ్రి:

పూలు, కాటుక, పసుపు, గంధం, అద్దం, అలంకరణ సామగ్రిగా చెప్పవచ్చు,

బొట్లు, కాటుక లేనిదే అలంకరణ పూర్తికాదు. స్త్రీ వొంటికి పసుపు, నొసటికి బొట్లు, కంటికి కాటుక అందానిస్తాయి.

1.2.3.1 <u>బొట్లు - విధాలు:</u>

జానపద గేయగాథల్లో స్త్రీలు అలంకరించే బొట్లు విధాలు ఈ క్రిందివి.

| | |
|---|---|
| బొట్టు | శ్రీగంధము ముత్యపుబొట్లు |
| కస్తూరి బొట్టు | తిరుమణి రేఖ |
| కస్తూరి తిలకము | కుంకుమ |
| కస్తూరి రేఖ | పచ్చబొట్లు |
| ముత్యపుబొట్లు | |

'కుదురైన బొట్టు పెట్టి' 'నొసట కస్తూరి రేఖనమరించి' 'నొసట కస్తూరి బొట్టుపెట్టి' (సూర్యసమ్మ కథ), 'అద్దమందుచూచి ఆల అతివ నెమ్మదురుషై కస్తూరి తిలకంబు సునమముగా దిద్ది' (ధర్మాంగద చరిత్ర - పాముపాట), 'కస్తూరి తిలకము బొట్టు పెట్టినాను' (బాలనాగమ్మకథ), 'చేరువుక ముత్యపుబొట్టు [illegible] నెమ్మొందుమున పెట్టి' (ధర్మాంగద చరిత్ర - పాముపాట), 'శ్రీగంధము ముత్యపుబొట్టుపెట్టింది' (సూర్యసమ్మ కథ) 'తీరిన నొసట్ల తిరుమణి రేఖ పెట్టింది' (చిన్నమ్మ కథ) 'ముదము కుంకుమ నీవు పెట్టుకొని' 'కుంకుమ ధరియించెనమ్మ' (కన్యవారి పాట - పదాల బాలరాజుకథ) 'నాల్గుకుంకుమ నిండుగపెట్టుగాను' (కామమ్మకథ) 'పచ్చబొట్లుపెట్టి' (పల్లెటూరి కథ) అనే గేయగాథాభాగాలు ఉదాహరణలు.

1.2.3.2 <u>నేత్రాలంకరణ:</u>

జానపద స్త్రీలు కళ్లకు కాటుక దిద్దుతారు. కళ్లకు కాటుక అందానిస్తుంది. 'నల్లని నేత్రాలు కాటుక దిద్ది' 'కలువ కన్నులందు కాటుకుంచినుగా' (సూర్యసమ్మకథ) 'అనుపమము రీతు నాలుగన్నుల కపుడు కాటుకుంచిరి' (ధర్మాంగదచరిత్రపాముపాట) అను కథాగేయభాగాలు ఉదాహరణలు.

1.2.3.3 <u>కేశాలంకరణ:</u>

ఇతర అలంకరణల తోబాటు కేశాలంకరణకు కూడా జానపదస్త్రీలు ఎంతో ప్రాముఖ్యాన్నిస్తారు. జడ, కొప్పు, గంటు కేశాలంకరణలోని రకాలు.

దుఃఖమూ, రోగమూ కలిగినప్పుడు మాత్రమే కేశాలంకరణను నిర్లక్ష్యం చేస్తారు. స్త్రీకి జుట్టు అందం. జుట్టుకు నూనెరాసి, చిక్కుతీసి జడగాని, కొప్పుగాని వేస్తారు. కొప్పు పెట్టుకోవడానికి వెంట్రుకలు దండిగా ఉండాలి. పెద్దకొప్పు ఉండటం అందం. కొప్పు పెద్దదిగా రావడానికి సవరం పెడతారు. కుదుప్పకోవేందుకు దువ్వెనలు, చిక్కుతీయుటకు వెండి లేదా బంగారు పిక్కంటి గాని వాడతారు. జడమీద రాగిడి, పూబిళ్ళ ధరిస్తారు. కొప్పు మీద కొప్పుగొలుసు ధరిస్తారు.

'గాంధారి దేవమ్మ మాటలు చెప్పింది - కురులు వాల దువ్వింది. కురులగాను, జడవేసి' [గాంధారి కథ] 'కురులు ముద్దుగ దువ్వి కొప్పును సవరించి జడవేసి, గొలుసులంత వెయ్యి మేలకము' [ధర్మాంగద చరిత్ర - పాముపాట], 'కొప్పును ముద్దుగ దువ్వి కీలుండగా వేసి' [సహాసమ్మకథ] 'కొప్పు ముద్దుగ దువ్వి కూర్చి వేణిమగా' [సహాసమ్మకథ] 'పారకొప్పులంత కొను' [ధర్మాంగద చరిత్ర - పాముపాట] 'చిక్కుతీసి మరి, కొప్పులు పెట్టను' [బాలనాగమ్మకథ], 'జడ జానెం కురులే అన్నయమ్మా! కీలుగంటుగా వేసి యున్నదమ్మా' [శ్రీ లక్ష్మమ్మకథ] అని ఉదాహరణలు.

జానపద స్త్రీ ఎక్కడికన్నా బయటికి వెళ్లేటప్పుడు కేశాలంకరణకు ఎంత శ్రద్ధ తీసుకొంటుందో ఈ క్రింది గేయభాగంలో గమనించవచ్చు.

'' నాంచారి ఎరుక చెప్పడానికి ప్రయాణమవుతూ'' -

' ఉల్లి కూడా - మొట్టి దించి
మొట్టిన దింపక - విరిగొబ్బరిగాంచి
విరిగొబ్బర మూడు - గంపెరుముకంచి
జాలారి బండెక్కి - తాపాలి కుండి
. . . . . . . . . . . .
పగిడి పికర్లింది లోన - పాపిడరు పరచి
ఎండిపికర్లింది లోన - తలిపికుర్రదవి
ఎండికంటికి తప్పకుండా ముత్యాలకూర్పు
ముత్యాలు ఒక వరుస - పచ్చలు దాపి
పచ్చలు ఒక వరుస - పగడాలు దాపి
పగడాలు ఒక వరుస - రంగులే దాపి
రంగులే ఒక వరుస - ముడిచాని పూలు
ముడిచిన పూలతో - ఓనాని జడలు '

- ఎరుకంచాంచారి కథ

<u>పూలపై మక్కువ:</u>

పూలకు మన సంస్కృతిలో ముఖ్యస్థానముంది. ముత్తయిదువలు కన్యలు మాత్రమే పూలు ధరిస్తారు. జానపద స్త్రీలు, పూలు జడలో మక్కువతో ముడుచుకొంటారు. విరజాజులు, సంపెంగలు, మల్లె, బంతిపువ్వుల పట్ల ఆసక్తి ఎక్కువ గేయాల్లో సహజముగా ఉంది. 'సూరుతుం ధారణంత పూలుతలంద లోన ' ఇష్టతంగాల్ కథ, 'కురులు ముద్దగ దువ్వి విరులు సవరించి' ఇత్యాదిగా చెప్పారు

'జడ్డైన విరజాజులు, చామంతులు, మల్లెలు ధరియించి ' (సహస్రమన్న కథ) 'బంతిపువ్వు లవంగ, బయిలి ధరియించి ' (సురుకుల నాంచారి కథ) అనే గేయగాథాపాదాల్లో పూల ప్రసక్తి ఉంది.

1.2.3.4 మైపూతలు:

మేనికి మంచి గంధం పూస్తారు. వాటికి పసుపు రాస్తారు. నెక్కొల్లి కుంకుమ రేఖలు దిద్దుతారు. 'అత్తరువు మీరినగు అగరు గంధంబులు మెయినిమెరయ బూసిరి" ; ఇట్లాంటి అనేక నెక్కొల్లి కుంకుమరేఖలు తీర్చి దిద్దిరిగా ' కేయూరాంగద చరిత్ర – పాముపాట) 'మేనున మంచి గంధముబూసి ' (సహస్రమన్న కథ) 'నెక్కొల్లికి గంధము బూసెను ' (బాలనాగమ్మకథ) 'పసుపు యొడలుబూసి (సర్వాంగాల్ కథ) 'సర్వాంగ పసుపు బూసి ' (కామమ్మ కథ) అనే కథాగేయ పాదాల్లో మైపూతల ప్రసక్తి ఉంది.

1.2.3.5 దర్పణ సాధనం:

అలంకరణ పూర్తయిన తర్వాత అద్దంలో చూసుకోంది ఏ స్త్రీకైనా తృప్తి ఉండదు. అలంకరించుకొని అద్దంలో నీడ కనబర్చగా స్త్రీకి మురిపెంత అందంగా ఉండేవారు.' నిలువుటద్దము నీడలు కనబర్చగా – దిగ్గనాకనబడె మురారాన్నియు' ' నిలువుటద్దములో నీడను చూడ సాగె ' 'నిలువు అద్దాము పతికిచ్చినాడే, అద్దములో నీడ జూచినారు ' (బాలనాగమ్మ కథ) అని ఉదాహరణలు.

1.2.4 ఈ ప్రకరణంలో కేశస్వరూపం, వస్త్రధారణ, నగలు, కేశధారణ, బొట్టు కాటుక, పసుపాది అలంకరణ సామగ్రి గురించి ఉన్న వివిధ విషయాలను పరిశీలించి లోక గేయగాథల ఆధారంగా విశ్లేషించడం జరిగింది.

ఈ ప్రకరణంలోని ముఖ్యాంశాలు - స్త్రీకి రూపం ముఖ్యమైంది. స్త్రీలకు పట్టు చీరలు, రంగు చీరలు, అద్దాలు, పూలు వాడిగించిన రవికెలంటే ప్రీతి. స్త్రీలు అలంకరణకు ఎక్కువ ప్రాముఖ్యాన్నిస్తారు. బంగారు, వెండితో చేసిన నగలను శిరసు నుండి పాదం వరకూ ధరిస్తారు. స్త్రీల కు తలకట్టు విధానాల్లో జడకొప్పు ముఖ్యమైనది. ఇంకా గాజులు, కాటుక, పూలు, అద్దం, అలంకరణ సామగ్రిగా వాడేవారు.

జానపదగేయగాథల్లో కనిపించే స్త్రీ ప్రవర్తనా విధం, నడవడిక ఆధారంగా స్త్రీ స్వభావ వైవిధ్యాన్ని రెండవ ప్రకరణంలో వర్ణించడం జరుగుతుంది.

..

# రెండవ ప్రకరణం

## ౨. తెలుగు జానపద గేయగాథలు - స్త్రీ స్వభావ చిత్రణ

౨.౦ స్త్రీ స్వభావాన్ని గూర్చి తెలుసుకోవాలంటే ఆమె ప్రవర్తించే తీరును, నడవడికను, గుణగణాలను పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్త్రీ స్వభావం లో ఇమిడివున్న వివిధ గుణాలను తెలుగు జానపద గేయగాథలు ఆధారంగా వర్ణించడం ఈ ప్రకరణ లక్ష్యం. స్త్రీ స్వభావంలోని వివిధ గుణాలను అకార క్రమం లో పరిశీలించడం జరిగింది.

౨.౧ <u>అనుమానం:</u>

అటుకులు పిండిలాగా అణగి మణగి వున్న కోడలైనా అత్తగారికి అనుమానం ఉండక పోదు. సుందరి తన భర్త నాగరాజుతో కలిసి దివ్యతీర్థములు తిరిగి వస్తానని అత్తను అనుమతి కోరుకుంది. అందుకు అత్తలేదని 'రావేరు పెట్టుకొని యుల్లు వెలియు విపుడు, వాము వాళ బిడ్డలతో వారంగ ఉంటె వచ్చినారైన మీరు వర్తించుటకు

ఈ కొంకు కొంటేనే. ఇది నిజముకాదా' అని దూషించడం "అనుమానం ముందు పుట్టి అదది తరువాత పుట్టింది" అనే సామెతను గుర్తుకు తెస్తుంది.
( ధర్మాంగద చరిత్ర – పాము పాట ).

2.2 <u>అర్థం:</u>

కొంత మంది స్త్రీలు లేని పోనివి కల్పింతి. గొప్ప పెద్దవాళ్లు అర్థాలు వక్రంగా చెప్పగల సమర్థులు తమకు నచ్చని వారిపై అర్థాలు చెప్పి, వారిని బాధించ దానికి వారు వెనుకాడరు. మూర్ఖులుంటారి మూర్ఖపు చెప్పుకొంటిరి నచ్చిన అడుగులను, అనుమానించి ఇల్లు వదలి పోయేట్లు చేస్తుంది. పెనుముండ తిరిగి వచ్చిన భర్త తెల్లారని అడుగుతాడు –

' వారు వచ్చినది చూచి వండి నేను పెట్టాను
ఎనుమును వండి నేను ఎనుగటికాయ కూర చేసి
. . . . . . . . . . . . . . . . . . .
పచ్చపర్ణ చీరను కట్టిం చేయిచ్చితిని
బంగారు పాముల్లను బాగుగా చేయిచ్చితిని
ఆభరణములిచ్చి అటు చేయిచ్చితిని
పిల్లలారు బంగారు బొమ్ములు చేయిచ్చితిని' అని పలు వాక్యాలు

పలుకాగ్చి. పిల్లకు ఎరుపు వచ్చి పలికి ఎవ్వరూ తెలని వారి కొరకు వెదకి పేరాలిని భర్తకు చెప్తుంది. ఇలా మూర్ఖపు అర్థాలు చెప్పడంతో తమ నైపుణ్యము ప్రదర్శించడం కొంటుంది. ( వల్లంగార్ కథ ).

మాతృత్వం, తను పుత్రులను గారాబంగా చూడ్డం, సహించలేక, విషం కలిపిన భోజనం పెట్టి పుత్రులను చంపించిందని, అను పదాలు రాజుతో అర్థాలు చెప్తారు. ఫలితంగా మాతృత్వాన్ని ప్రశ్నించడానికి వెరపెట్టుకుంటుంది.
( కాంభోజరాజు కథ ).

తనకు వచ్చిన వారితో నిందలు వేయడానికి స్త్రీలు వెనుకాడరనడానికి లక్ష్మమ్మ అత్త, ఆడబిడ్డల పట్ల వాక్కులు. తాము ఎంత బాధించినా లక్ష్మమ్మ ఎదురు చెప్పక ఎప్పటికీ సౌభాగ్యవర్తనకు నిందం కల్పించి తిట్టి -

' ఏమి ఆ రోజు పెండ్లాడి వచ్చినావు - భాగము దాచని నీవు తెచ్చినావు

ఎవ్వాళ్ళింటి కండ్లబాటునయ్యా - ఒకటి యమునే బదారంటాడి

ఎదమునాటికే ఎగిరి తెచ్చినాది - అల్లాడదానికి బయట పడమునుండి '

అని కొడుకుకే తీరు తీరున నిందలు కల్పించి చెప్పడమే కాక అమాయకురాలైన లక్ష్మమ్మ దాసుస్వ మరగి ఉండని రంగుతనం అంటగట్టారు. (లక్ష్మమ్మ కథ)

మహాపాపమ్మకు దుర్గానికి వచ్చిన అప్పగారు తిట్టారు. అది మాటి అత్త దాలమ్మ 'ఇరుగూ పొరుగూ మరగియున్నావా మహాపాపి. నీమగడి అప్పన్నకే మరగి ఉన్నావా మహాపాపి తెక ఒక్కడైన నీ మగడు నీకు పంటేనా మహాపాపి' అని నిందిస్తుంది. (మహాపాపమ్మ కథ).

## 2.3 అమాయకత్వం:

కొంతమంది స్త్రీలు అమాయకంగా ఉండి ఒకటి మూర్ఖాడి కష్టాలు తెచ్చు కుంటుంటారు. దాలమ్మ కోడలు వంటి పనులు చేయుచుండుంది. మహాపాపమ్మ వారి మోసములు కొనసాగమ్మా దాలమ్మా. మాయమ్మ వద్దా కట్టుకుంటిను. దాచిన పనినుండి పంపించగలదు మాయమ్మ. కూతుళ్ళు. వాళ్ళు చేయుంటు తాను అమ్మని' పతికి తనకు తెలియకనే మెట్టినింటి మనమాన పరువు. అత్త ఆరళ్లకు గురయింది. అమాయకురాలు మహాపాపమ్మ. (మహాపాపమ్మ కథ).

2.4 ఐక్యత:

స్త్రీలు భర్తమీద కోపంతో అలిగి పుట్టింటికి వెళ్లడం సహజం. గంగతో వాదులాడి పుట్టింటికి బయలుదేరిన పార్వతిని శివుడు బుజ్జగిస్తాడు. శివపార్వతులు ఎప్పటి వలె కలిసి మెలిసి ఉంటారు. అది చూసి గంగకు కడుపుమంటతో వెయ్యిన్నొక్క తిట్లతిట్టియు శివుపై అలిగి పుట్టింటికి వెళ్లిపోతుంది. (గంగా వివాహము).

2.5 అనుమానం:

స్త్రీ అనుమానాన్ని సహించలేదు. పరుల ముందు అందునా సవతి ముందు అనుమానం పొందడాన్ని అసలే సహించదు.

పెడపుట్టింటికి వచ్చిన నల్లతంగాయకు వదిన అగౌరవిస్తుంది. వదిన చేసిన పరాభవాన్ని భరించలేక బిడ్డలతో కూడ పాడుబావిలో దూకి మరణిస్తుంది. (నల్లతంగాయకథ)

శివుడు తాను గంగను వివాహమాడిన విషయం పార్వతికి తెలియకుండా జటాజూటంలో ఉంచుతాడు ఏమీ ఎరుగని వానివలె నటిస్తుంటాడు. ఒకనాడు పార్వతీ శివులు పాచిక లాడుతుండగా పార్వతి పదేపదే పందెమోడుతుంటుంది. శివుని జటాజూటం నుంచి గంగ తొంగి చూస్తుంటుంది. అలా గంగను చూసిన పార్వతి ఇన్నాళ్లు కన్నుల ఎదుట సవతి కన్పించ- ఎదుట సవతి కన్పించడమే కాకుండా, అందునా తాను ఏకాంత సన్నివేశాన్ని చూడడం, తనను పరాభవించినట్లుగానే భావించి కోపంతో లోలో తాల్చిన తాపముతో గంగతో వాదనకు సిద్ధపడుతుంది. (గంగావివాహము)

2.6 ఆడంబరం:

పతి నైపుణ్యం వల్ల పేదరికం తప్పినా, గత వైభవాన్ని మరిచి పోలేక 'మా తాతలు నేతులు తాగారు మా మూతులు వాసన చూడండన్నట్లు' కొంతమంది స్త్రీలు ప్రవర్తిస్తారు. నల్ల తంగాయ భర్త పెడ పుట్టింటికి ఏ చేరం కంటె కూలీని చేసి

ఆశీర్వదం చేసేవారు వర్ణితంగాళ్.

'పూలు పెట్టుట పూర్వకర్మమోగద్దిమాయెను
వాసన తలంటుటకు కట్నమాయెను కారణమూ
గంధమిత్తు చేకులం పేరట్ల కారణమూ
కుంకుమమిత్తు చేకులం కూతురేయు చెదువమూ
రాజైన మామయ్య రాజ్యమే మండగాము'

అని అరంబరాన్ని పాడుకుంటుంది.

2.7 <u>ఆవేదన:</u>

భర్త అనారోగ్యపీడితుడు నారాయణుడే ఆవేదన వరించవలసినది. లక్ష్మమ్మ భర్త భాగం దాని యిల్లు మరిగి, నారాయణ అక్షం చేస్తాడు. పతియే తప్పులు చేయగ పెట్టిన కొంత పరమ పతివ్రతవల్లు. తల్లిదండ్రులకు కూడా చెప్పక తనలో తానే కుములి పోయిన ఉత్తమయిల్లాలు లక్ష్మమ్మ. [1]లక్ష్మమ్మకథ[1]

2.8 <u>ఆశ:</u>

స్త్రీ ఆశ సంతానం కోసమూ, పుట్టింటి మోదుగ, పేరలు పరం మోదుగో ఉండవచ్చు. సందర్భాన్ని బట్టి కథాగత పాత్రలకు మంచిగాను, చెడుగాను పరిణమించ వచ్చు.

స్త్రీకి సంతానమంటే ఆశ. భూలక్ష్మి దేవమ్మ జంగమ మహాముని ద్వారా సంతానప్రాప్తిమార్గం తెలుసుకుంటుంది. ముని పదునండ్లు మాతళ్ళు కోసు కొమ్మంటారు. భూలక్ష్మి దేవమ్మ ఆశకొద్దీ 'అరకు గంపెడు పండ్లు కోసినారి, పెట్టు దిగాను లక్ష్మీదేవమ్మ యేడు పండుకే పడక పడితో మున్నన, తొక్కుమ పేములు ఎ కోసాము' నై గింజలాగంలో స్త్రీకి సంతానంపై ఆశ ఎంతున్నదో వ్యక్తమౌతుంది.

[1] బాలనాగమ్మకథ.

స్త్రీకి అత్తింట ఎంత సిరిసంపద ఉన్నా పుట్టింటిమీద ఆశ ఉంటుంది. గంగను శివుని కప్పగించే సన్నివేశంలో 'అత్తవారింటి భాగ్యమెంత కల్గిన, మొదట పుట్టింటివారనవలదంటకు', 'ఆకారము వారిని తనకాపురంబుండిన, మొదట పుట్టింటివారే వలదంటకు ', ' అని స్త్రీలకు పుట్టింటి మీద ఉండే ఆశ ఎటువంటిదో తెల్పు దీనమ్మున వచనమ్ములు వ్యక్తం చేస్తారు. (గంగామాహాత్మ్యము)

స్త్రీలకు నగలు, చీరలంటే ఆశ ఎక్కువ. చీరలు, నగలు ఆశ చూపిస్తే అసాధ్యమైన పని చేయమన్నాకైనా సిద్ధపడతారు. ఎంగాడి వాడు నాంచారిని ఎరుక చెప్పేందుకు రమ్మని పిలుస్తాడు. నాంచారి ఒప్పుకోదు. పసిడి గద్దె నాగా చేయిస్తా ఎరుకలనాను వందనాలరము నీకు చేయిస్తనమ్మా ఎరుకల నాను, నీవు కోరిన సొమ్ములు చేయిస్తనమ్మా ఎరుకల నాను ' అని ఎంగాడి వాడు పలుకుతాడు. నాంచారి సొమ్ముల కోసం భ్రమపడి ఎరుక చెప్పను అంగీకరిస్తుంది. సాహసం చేస్తుంది. స్త్రీలకు సొమ్ముల పై గల కాంక్ష ఎలా ప్రస్ఫుటమవుతున్నది. - ఎరుకల నాంచారి కథ. )

తంబళ్ళవాడు చీర, రవికలు అడిగితే , పతికి ఈ విషయం తెలిస్తే, తనకు అవమానం వాటిల్లుతుందని తెలిసి, బాలనాగమ్మ ఇచ్చిన చీరని వర్ధిరాజుకు అందిస్తుంది. ఈ సందర్భంలో నాయికకు మేలే జరుగుతుంది. (బాలనాగమ్మకథ)

2.2 <u>ఈర్ష్య</u>:

స్త్రీకున్న దుర్గుణాల్లో ఈర్ష్య ఒకటి. ఇతరులు బాగా ఉంటే సహించదు. ఎక్కువగా తోడికోడళ్ళ మధ్య, సవతుల మధ్య ఈర్ష్యాద్వేషాలుంటాయి. బాలమ్మ సహాయమ్మను ప్రేమగా చూడదు. తోడికోడళ్లు సహించలేకపోవడమే సహాయమ్మ అష్టకష్టాలు పడడానికి కారణమైంది. (సహాయమ్మకథ)

2.10 ఓర్పు:

'సహనము సంపత్తి' అన్నారు పర్వతనేని రాధాకృష్ణ. సహనానికి మారుపేరు స్త్రీ. ఓర్పుతో ఉంటేనే సంసారం సక్రమంగా నడుస్తుంది. 'సాధువులా జీవించు గుర్రంలా శ్రమించు' అన్నట్లు అత్తగారి అవమానములు ఎన్నినా చేస్తూ, సాధింపులను సహించిన సహనశీలమ్మ, వీరరాజమ్మ, చిన్నమ్మ వంటి కోడళ్ళందరో గేయగాథల్లో సహనానికి ప్రతీకలుగా దర్శనమిస్తారు.

రాజమ్మ చేసే పనులను తప్పుగా చూసి, 'పాతల్లి పనులాడలు పెట్టు మండ రాజమ్మ, చెప్పక పోతుంటే బాగున్నదని రాజమ్మ నీకు చెప్పుము' అని భర్త అడిగినా చెప్పకుండా అత్త ఆరళ్ళను ఓర్పుతో సహించిన సాధ్వమణి రాజమ్మ.
। వీరరాజమ్మ కథ ।

లక్ష్మమ్మ కూతురును, ఆడబిడ్డ కాదుకి ప్రసవానికి నిరాకరించిందని కక్షతో అత్త, ఆడబిడ్డ ఒక్కటై 'నీ బిడ్డనా ఉయ్యాల ఎపుడు - మేము కత్తుల మీద జరుగుతావు తల్లి, దాకుల మీద జరుగుతావమ్మా - తల్లి బిడ్డగా జూదరుల ఒక్కటి అన్నారు. ఎంతైనా లక్ష్మమ్మనైనా - యముని బాధలే పెట్టినాగాని' వారెంత సాధించినా సూటిపోటి మాటల పరుషము ప్రదర్శిస్తుందేగాని పల్లెత్తు మాటాడని సహనశీలి లక్ష్మమ్మ. ।లక్ష్మమ్మకథ।

2.11 కామం:

చిత్రాంగి సారంగధరుని మోహించి -

' నిండి మెప్పునను గొంటుకను వాంఛలో
వెలగొట్టుకొంటయ వేడు నీకగును
ననుగూడి పాలమ్ము సరసాల తనయు
కౌగిలింపకమ్ము కరుణ లేదను నీవు

...

అధరామృతము చిప్ప అదరింపుమనర
వాడిన అందము బాధింపుచున్నారు
మన్మథుడు వచ్చినపుడు మారు మంత్రులర '

అని సారంగధరుని కోర్కె తీర్చమనడంతో అత్తను కామ ప్రవృత్తి కనిపిస్తుంది.
x సారంగధర చరిత్రము - పదము x.

2.12 <u>క్రూరత్వం:</u>

సాధారణంగా స్త్రీలు సాత్విక స్వభావాన్ని కలిగి ఉంటారు. అరుదుగా నైనా సాధారణం కంటె కఠిన హృదయులు లేక పోరు. నల్లతంగాళ్ పిల్లలు ఆకలికి తాళలేక, పళ్ళు తీసుకొంటారు. వాటిని లాగుకొని తినడానికి పండ్రెండు సంవత్సరాలు పాతమునకి రాగులను వండుకోవడం కోసం పిల్లల పాత్రను, వరి పెరుకుగా అడవిబెట్టుచున్న క్రూర స్వభావురాలుగా మూలింపులింతారి మూలిని చిత్రించబడింది. x నల్లతంగాళ్ కథ x

x మూలిక్కి దమ్ము పిల్లలు అన్నం పెట్టక ఏడుస్తూ దాపాసైనా ఇమ్మని సవతి తల్లిని అడుగుతారు. అమె ఎంత క్రూరురాలో ఈ గేయపాదాలు చక్కగా చెప్తాయి.

' గొంత జనుడు పాలు దెచ్చినాడి । పిల్లలు పాలు తెచ్చినమ్మలారా
క్రూరకర్మకుల ఓ సహా పాపా । పాప పేరు పసవాడి తెచ్చింది
పరమంచి బిళ్లలు తెచ్చింది । వాలలో కలిపె నమ్ములారా '

ప్రాణాలు తీయగల అలాంటి పాలు పిల్లలందరికివ్వడంలో మాలతమ్మ రీతిలో మూర్తీభవించిన రాక్షసత్వం వెల్లడవుతుంది. x బాలనాగమ్మ కథ x

2.13 కోపం:

కోపం తమోగుణ లక్షణం. కోపం వచ్చినపుడు వివేకాన్ని కోల్పోవడం సహజం. ఒకరి మీద కోపం వచ్చినపుడు ఆ కోపాన్ని వారిపై ప్రదర్శించే ధైర్యం లేక అత్త మీద కోపం దుత్త మీద చూపిస్తూ ఇతరుల మీద ప్రదర్శించడం స్త్రీలలో ఎక్కువగా ఉంటుంది. దుర్గమ్మ కొడుకు పేరిరెడ్డి. ఇతడు తల్లి ఎన్నిక చేసిన కామాక్షిని వివాహ మాడక కులం, శీలం, ధనము సంపదలు, సమృద్ధి కలిగిన రాజమ్మను వివాహమాడాడు. అది దుర్గమ్మకు కోపకారణమవుతుంది. కోపంతో కొడుకు మీద వెంపలేక కోడలును కొట్టి, కసి తీర్చుకుంటుంది. (వీర రాజమ్మ కథ).

2.14 గయ్యాళి తనం:

సుకుమారమైన స్త్రీత్వం లేకుండా, చీటికి మాటికి పోట్లాడుకునే గయ్యాళులు లోకంలో లేక పోలేదు. అలాంటి గయ్యాళితనానికి మంచి రూపం జానపద గేయ గాథల్లోని అత్త. దానమ్మ కోడలు సహానమ్మతో కష్టమైన పనులు చేయించి, కూడు గుడ్డ సరిగా ఇవ్వక ఏడిపించి, కొడుకుతో వాదులు పెడుతుంది. అవి చాలక, నారన్న కొట్టమన్నాడు వెంటనే. సహానమ్మ కృతిలోని రూపాన్ని మార్చి, అత్తగారితో 'కోడలు దీపకుండలు ఇంటిలోని పేను దైవాము, జావిడు దీపకొప్పు ఇంటిలోని పేను దైవాము, అత్తతో నీవు లేకుంటుందే దైవామా' అని వాపోతాడు. దీనిని బట్టి దానమ్మ ఎంత గయ్యాళిగా ప్రవర్తించిందో వ్యక్త మవుతుంది. (సహానమ్మ కథ)

2.15 మమత్వం:

స్త్రీకి మమత్వం సహజగుణం. చిత్రాంగి పాత్ర తీరుగాదన తన మనం స్త్రీగా మలచబడింది. తన కోరిక తీర్చని పోతురాజును తీసుక వెళ్లడానికి వచ్చిన సారంగధరుని

మారితే, మోహించి, తన కొడుకు తీర్పును బలవంతం చేస్తుంది. అతని నిరాకరిస్తే చిత్రాంగి. తర్వాత సమాచారాలైన చివరకి, సారంగధరుని కొడుకు తీర్పునుపరం లో చిత్రాంగి పాల మనస్తత్వం ప్రదర్శితమవుతుంది.1 సారంగధర చరిత్ర - పదము 1

## 2.16 తారతమ్యం:

స్థితి, గుణ తారతమ్యాన్ని ఎక్కువగా పాటించేది స్త్రీ. సమానస్థితి ఉండేవారిని గౌరవించడం, తక్కువవారిని తక్కువగా చూడడం, వచ్చినప్పుడు అవతల వారి స్థితిని తెలుసుకోవడం, స్త్రీలలో కనిపించే తారతమ్యాన్ని పాటించే స్వభావానికి అనుగుణమైన అంశాలు. గంగాగౌరి సంవాదంలో ఈ విషయం స్పష్టమవుతుంది.

' గౌరి 'తెలియకున్నను నీవు జాలారి దానవు । విన్నాము వలపునేరవుగునుడు
గంగ - కులమెంచితేలేదు గుణమెంచి తెచ్చును । జాతులెన్నగ నీకు పనిలే గవురమ్మ

. . . . . . . . . . .

జాతికానిదాని కంటె సంకటమునుగలిగె । వాజారుకొప్పులమాలి జాలారి గం
కోడలు కూడా తన బిడ్డ వంటిదిగా భావించక, ఒక దాసీగా పరిగణించి, ఆ సమయమే రాజమ్మలకు చేయిస్తూ, కోతి, కోపి కొరండ్రకం పెడ్తుంది. అయినా అంతగాక కొడుకు ఇంట లేని సమయం చూసి, తిట్టికొట్టి ఇంటినుండి వెళగొడ్తుంది. అడవిదారిన పుట్టింటికి వెళ్తున్న రాజమ్మ దొంగల పాలైంది. మాన సంరక్షణకై వారితో పోరాడి వీర మరణం పొందుతుంది. ఈ విషయం తెలిసిన పెద్దింటి తల్లిని దూషించి, 'కోడళ్ళ వత్తాలు కోపి తినకుండా ఉండాలి, అయినాను దేవతి పాత్రయందు నేను ఎవుడు' అని అంటూ వెళ్ళిపోతాడు. x వీర రాజమ్మ కథ x

అత్తా కోడళ్ళ మధ్య పోటూరుపం తెలియని చేసే మహోత్తం కుటుంబ జీవితం ఎన్నో కలగండ్లకు లోను కావలసి వస్తుంది.' ఇంటిలో పోరున్న ఈ రీతి ఎదుగుమా, కాపుర, పోరుమంచిదికాదు, పరిణామాలు ఇంతారు. మంగురూ మొన్నదరు, వగుటాల్లా కలుగూ లోకావ, ఆపత్తి వస్తును. అన్న వెడిపోవు ' వీర రాజమ్మ కథ చివర ఉన్న కవి వాక్యాలు సత్య మన్నుతాయి. అత్త కోడళ్ల మధ్య

సామరస్యం కుదిరినపుడే గృహం ఆనందనిలయమవ్వగలదు. 'స్త్రీకి స్వాతంత్ర్య మెప్పుడు వస్తుందో అప్పుడే అత్తాకోడళ్ల సమస్య కూడా పరిష్కృతము అవుతుంది'[1] అని కొత్తపల్లి రంగారావుగారు పరిష్కార మార్గాన్ని సూచించినారు.

3.4 సవతులు:

ఒక భర్తకిద్దరు లేక అంతకు మించి భార్యలుంటే వారిని సవతులంటే, సవతుల్ని సవతి అంటారు. కొన్ని ప్రాంతాల్లో 'సరాలు' అని అంటారు. ఒకా పురుషుడు ఒకరి కంటె ఎక్కువ మందిని పెండ్లాడేందుకు, ఐరోపాక స్త్రీభోగం ప్రేమముగాని, భోగ దృష్టి గాని, సంతానాపేక్ష గాని కారణాలై ఉంటాయి. ఒక వస్తువును పలుగురు వినియోగించడంలో సమభావం కుదరక పోవడమే కాక విభేదాలు రావడం సహజం. "ముసలి ఇల్లు ముడివడును కాని, మూడు పేగులు కూడవు' అనే సామెత అక్షర సత్యం. సవతుల సంబంధాలు కయ్యాలకు సంబంధాలు. భర్తకు గందరగోళం సంసారం అల్లకల్లోలం.

సవతుల కయ్యాలకు గంగాగౌరి, రుక్మిణీ సత్యభామలుదాహరణంగా చెప్పవచ్చు. స్త్రీ సవతి ముందు అవమానం పొందటాన్ని సహించదు. శివుడు గంగను సిగపై ధరించి జటాజూటంలో దాచి సతీ ఎరుగని రాణిని ఉంచాడు. ఒక రోజు గౌరీశంకరులు పాచిక లాడుతుండగా పడిపడి ఓడిపోతున్న పార్వతిని జటాజూటంలో నుండి గంగ తొంగి చూస్తుంటుంది. ఆ దృశ్యం పార్వతి కంటబడుతుంది. గంగను చూసిన పార్వతి, ఆటలో తన్ను ఓడిన సతి, కన్పించకుండా ఉండగా తాను ఓడిపోతుండగా సంతోషంగా నిక్కి చూడడం, తనను పరాభవించినట్లుగా భావించి, లోలో లోకువైన తాను అవుతుంది.

- - - - - - - - - - - - - - - - - - - - - - - -

1. పల్లెపదాలు – స్త్రీలపాటలు, శ్రీకొత్తపల్లి రంగారావు, గృహలక్ష్మి, ఆగస్టు, 194[?]

సవతుల మధ్య వివాదాలు రావడం సహజం. పాటలలో సవతులు ఎవరెంత అంటే ఎవరెంత అని ఒకరి కంటె ఒకరు తామే గొప్ప వారమనే, ఒకరినొకరు తిట్టుకొంటారు ఎదురాడుతారు. ఈ విషయాలు గంగాగౌరి పాటలలో స్పష్టమవుతున్నాయి.

గంగను చూచిన పార్వతి కోపంతో -

'ఎవతెవె దండమని శిరమెక్కి కూర్చుంది - గంధ్యానమతి కండ్లుగానరను
కండ్లు గానవింపుంటే గంధ్యానికేగాను - గౌరమ్మ ఆకాశగంగనే నేను
గంగవైతే నీవు గగన మందుండకను - మగని శిరమెక్కుట తగునటే గంగా
మగని యన్నాకు నేను మారు చెప్పకను - ఉండమన్నా డిమంటి గౌరమ్మ
అల్లయితే మరుమాటలాడకుండగ నీవు - తిరిగుండు ఒకమాట ఎన్నాళ్ళరిగంగ
మదనాంతకుని కరుణామీద గరిగంటి - పరిగుంటి మనకేమి కాదునగౌరమ్మ
గతిమాలి వాయుంటి కడ కరింపుమన్నావు - మత్సరములాల డిమాటనేగంగా
ముందున్న తపనమునకండేను మీకెట్టి - వెనుక కామ్ములు వాటిమనిగౌరమ్మ
అప్పకలు ఇప్పకలు మప్పకలు తీసుకొని - మర్లుకొని నా మగనితోటితిని గంగ
మప్పటిని యితను నే వద్దన్నమాదను - కమ్మకామునకు వేతిగాదు గౌరమ్మ
హీన జాతిని నీవు యింటను వచ్చితే - గతిమాలి వచ్చినగంధ్యాని గంగ
జముకలో బంగారు ఎంతమంచిబిడ్డ - ఎంప్పుం బిడ్డతే యేమి గౌరమ్మ
హేమవంతుని పుత్రిపిల్ల కేందుకును - పూజ్యులాంమ వమ్ముం కొడుకు గంగ
హెం వమ్ముతమునకు కాంతూరమునుబిడ్డ - ఎంప్పుంబిడ్డనేమి గౌరమ్మ
వంపు మందులువాంతలవు కొండలయుండు - నీకు పుట్టిన వినుముగౌరమ్మ

'నేనమ్మ నీవు జాలారి దానవు - నిన్నులవంటివే పంతంతుడు
కులమింటిలో తడు గుణమింటిదెన్నను - జాలరిపుట్టింటికు వదిన గౌరమ్మ
నది పడుచులను పెదవి పాదములు తొలగిల్లి - ఈ భూమిని వదిలిస్తివంటింకా గంగ
తండ్రి దక్షుని శిరము చిదుముని ఏ గాల్చింది - తర్వాత గాలిదు తెరవ గౌరమ్మ
నీకునా యమునా వెరజాదే నీవు - గంగదిందుము మారి గంగయ్యాతిగంగ
నా జాతిపేరిమి నీ జాతి పాటిమి - ఉన్నప్పు తెలుసు నీవు దిందు గౌరమ్మ
ఉన్నప్పు తొ నన్ను పుండమన్నపుడుకు - తప్పక నీ తిప్పాతరిగింతు గంగ
నీవు తరిగిన కూర నేను తరిగిన కూర - వడ్డించుమునదిమనిక గౌరమ్మ
వెంపకాయములుగాల్చి వెన్నులాడదేనా - జాదటి తెలుసుమారి జాలరిగంగ
నీవు కాల్చిన కాయమేను గాల్చిన కాయ - గంపవిందింతుమేకాంత గౌరమ్మ
అతివమణాక్రమముండకుండగ నన్ను - పండ్లు బాబురాంగాడుడుగంగ
నీవు గాల్చిన పండ్లు నేను గాల్చినపండ్లు - దాయిరకు పంపెను నాను గౌరమ్మ'

అని గంగా,గౌరి ఏ వెంత అంటే ఏమెంత? అని పాడుతారు. చివరకు. గంగను తక్కొందుకు గౌరి సిద్ధపడటం ఆ 'పదము తర్వాత్వపాయములలో పెంత ఎక్కువగా ఉంటాయో తెల్లని అవుతుంది. అందుకే గంగ తిరుని విహారమాదలయినపుడు -

'ఎవిశ్వాగ్యములున్న నన్ను ఏ శౌఖ్యములున్న నదిని మీద బ్రతుకు చెప్పగాదు
పతి మీదను బ్రతుకు పతి పెండ్లమను దొంగమనమేకాని దొరతనంగాదు
అయిన్న పతుని పద్దాలు పెల్లను ఎరుకుమురాలు యమరాలి బ్రతుకు
దొప్పతిపొందము పతి ఆ పెంగ్లిన రతి తప్పినాతమనిందును అంటుమటి'

అని తత్వమున్న పాలంచి చేసిన పదంయాలు గంగ జీవితం వగ్గ్రహాక్షిపాయి.

కర్త ప భార్య మీద కొంచెం ప్రేమ అధికంగా కనబరచినా పదాలు పాడారు. పార్వతి గంగను పాడుతారు, గంగజాబాలం దాగిగా పేరి శేత

అలిగి పుట్టింటికి పంపమనుతుంది. శివుడు ఆమెను బ్రతిమాలుకొంటాడు. తర్వాత ఎప్పటివలె వారు కలిసి మెలిసి ఉండటం గంగకు కడుపులో చెయ్యిపెట్టి కదిపినట్లయి -

' అమ్మోరూ బ్రతుకంతయు కాదని తల్లి చెప్పినమాట దాటలేకను
అలికింక చెల్లింపకుండన్నైయున్న యమ్మోయమ్మోడనున్న నేడెప్పటికి
అప్పుడే కాదనటి నమ్మరాదనిగాని ఇంటికి సంపదలయ్యెరుగ్గైనటి
ఆడదానికి నీవు మతి వదలించుకొనగులుకు ఇంత గొల్లయయ్యెరుగ్గైనటిగా '

అని శివుని పెళ్ళాడిన గంగపుట్టింటికి పోతుంది. ఈ పరిస్థితిలో భర్త పరిస్థితి అడకత్తెరలో పోకచెక్క అవుతుంది. (గంగామహాత్మ్యము)

విశాలంగా ఈ విషయం గంగాగౌరీ శివులకు సంబంధించినా ఇద్దరు పెళ్ళాల మగడు పడే అగచాట్లు భార్యలు మగల్ని పెంచితే పెట్టేవాళ్ళు , జానపద జీవిత అనుభవంలో నుంచి వెలువడిన విశ్వాసాలు.

సవతులంత ఒకరి మీద ఒకరు చాడీలు చెప్పి, భర్త చేత దండన వేయు దానికి ఒకరు. మారెమ్మ దేవి తన పుత్రులను గారాబంగా చూడటం, సవతులకు నచ్చక మారెమ్మ దేవిపై కుటపన్ని 'పాపమా మేము నిమ్మలను పోస్తేయుంటే నిన్ను గిరిని బిడ్డలకు పెట్టి వండి వుంచును. ఇంతలో మేము పోయి ముందరనున్న అన్నము పెట్టుకొని బిడ్డలకు పెరికి చెప్పితే' మనీ రాజులో చాడీలు చెప్తారు. రాజు ఆ కోపం మారెమ్మ దేవిని సంపుంకరావలెంలో చెరలో పెట్టిస్తాడు. (కాంభోజరాజుకథ)

3.5 సవతి పోరు:

మగని ఏకైక భార్య సవతి పోరు. సవతి పోరుతో ఒకరిపై ఒకరికి ఈర్ష్య ఉండటం సహజం. సర్వసామాన్యం. 'భర్త కావాలనుకుంటాడు కాని సవతి పోరు వద్దనుకుంటు' అన్నట్లు సవతి పోరు ముందు అనుమానం పొందేందుకు ఏ స్త్రీ

అయినా తప్పలేదు. కోడళ్ళు పనులు పొందుకు వంతులు వేసుకుంటారు. అత్త ఒక కోడలిని ప్రేమగా చూడ్డం మిగిలిన వారు సహించలేరు. ఆ కోడండ్ల ఈర్ష్యాసూయల కారణంగా ఆ సూర్యమ్మ అవస్థలు పడుతుంది.

సూర్యమ్మను దానమ్మ ప్రేమగా చూడ్డం సహించలేని ఆ కోడండ్లు ఈర్ష్యతో కుట్రతో సూర్యమ్మ చేత వంటపనులు చేయిస్తుంటారు. అత్త సూర్యమ్మ తో ఆ మాటలు చెప్తుంది. పుట్టింటి నుంచి దానిని తెచ్చినది ఆ పనిని చేయిస్తావని సూర్యమ్మ తనకు తెలియకనే పుట్టింటిని అనుమానిస్తుంది. దానమ్మ కోడలి కోరికను సాధించలేక, సూర్యమ్మ పుట్టింటినుంచి తెచ్చిన ధనధాన్యసంపదనంతా లాక్కుంటుంది. అంటారు -

' పడుచాళ్ళం పెద్దకంటు ఆడను పిల్లా
పడుచాళ్ళు కుడుపు ఎంగు ఆడను పిల్లా
పడు వాళ్ళ కళ్ళాపు ఎంగు ఆడను పిల్లా '

అని సూర్యమ్మను వంటపనులు చేయమంటుంది. ( సూర్యమ్మ కథ )

ఆ కోడండ్లు ఒకర్తె వాకిట పాటలు చెప్పలేదానికి కూడా ఏమనరు. చిన్నమ్మను అత్తమామలు గారాబంగా చూడటం సహించలేని ఆ కోడండ్లు 'చిన్నగాక మొయ్యాన్నిని దానికి గారాబమైనా - వంటవార్పులు తెలియని దానలా మనము' ని వారంతా మాట్లాడుకొని, మామదగ్గరికి -

' మా చిన్న కోడలు నైన మామా ముద్దుల కోడలు
గోరింటా అని చెట్టు తీసే మున్నెం గాక్కిసది
మున్నెం గాక్కి చిన్న తెల్లగా పిమామగారు
చిన్నగాక మొయ్యాన్నిన దానికి అంత మురిపెము? ' అని పాటలు చెప్పి

మామగారి అగ్రహానికి చిన్నమ్మను గురిచేస్తారు. ( చిన్నమ్మ కథ )

3.6 కోడలు - అవమానము:

సర్వ సాధారణ అవమానము, కోడలికి అత్తపోరు. అత్త భర్త, తమ్ముళ్ళు-పెళ్ళి కాని ఆడపడుచు వీరా సంసారి పెట్టిన అవమానము ఈ యింట్లోకి వచ్చిన కోడలు మీద కారాలు మిరియాలు నూరడానికి వెనుకాడరు. అందుకే అత్తను శత్రువుగు చూస్తారు.

లక్ష్మమ్మ కూతురును తన కుమారుని కివ్వమని అడుగుతుంది. లక్ష్మమ్మ అంగీకరించదు. తల్లి కూతుళ్ళు ఇద్దరు -

' ఏ బిడ్డైనా యివ్వక ఎవరికీ నీకు కష్టంమీద పెరుగుతావు తల్లి
[illegible]
కాళ్ళుమీద పెరుగ ఎంతమ్మా తల్లి బిడ్డగా ఇద్దరు ఉన్నారు,
కోడలైనా లక్ష్మమ్మైనా - యమునిని కాదని వెళ్ళిపోయినారు '

అంతే కాకుండా రంకు అంటగట్టి, భర్తచే అవమాన పరుస్తారు. (లక్ష్మమ్మ కథ)

పడినట్లు మనుమానములు కూడా అవమానములు అనుభవించినా కోడ ఎక్కువ. తల్లి పెట్టిన వంటకములు తినుటకు సూర్యమ్మ కంటకం కన్నీరు ఆకంటం ఒప్పుకుంటే, సహకార, పామునూరులు వక్షం చేసిన ఆడబిడ్డలు సూర్యమ్మ కథలో కనిపిస్తారు.

తల్లి తర్వాత తల్లి వంటిది వదిన. తల్లి దండ్రుల తర్వాత ఇంటి బాధ్యత అన్న, వదినపై ఉంటుంది. చిన్న వయసులో తల్లి పోయిన ఆడపడుచును, కాని మరదలుగా కాక పెంచి తల్లిగా లేదు తీర్చిది వదిన. సూర్యమ్మ పుట్టిన మూడవ నాటే తల్లి పోగా, తండ్రి మారుమనువు చేసుకుంటాడు. ఈ సవితందును అన్నవదిన 'బంగారమువంటాయని, కాలాక్క తాయను ' గా పెంచుతారు. అట్టి కష్టాలు పడుతూ సూర్యమ్మ పుట్టింటాను ఎంత వేగముగా పెరిగింది తల్చుకొని దుఃఖిస్తుంది. సూర్యమ్మ

అత్త పెట్టిన వంతుపనులు చేయలేక –

' వదినా వదినా నాయమ్మా నాయమ్మా
ఏమైన ఒక పని చెప్పనైతినిగా నాయమ్మా
వంటమారి మాయత్తపనులు చెప్పను గాదమ్మ
అంతటి పేరమూలు యింత కొట్టను గా మారదినా
నాముద్దుగాబొమ్మలు అడిపిచ్చాలాడినమ్మా
నా కష్టాలములు నీవు మారరావా నాతల్లి '

అని వదినను తల్చుకొని ఏడవడం హాస్యమ్మను వదిన ఎంత అపురూపంగా చెందటం వదినమారుతుంది.

భర్త మనుషిగా గుండాన పడుతూ హాస్యమ్ము వదినను తల్చుకొని

' నాకన్న తల్లీ, నా నాభ్యవదనా మారదినా
అగ్గువాలు పోసి వనువెంచినావు మాయమ్మ
అప్యకారిమారాలి అన్నాది ఒక మాటాడనమ్మ
పుట్టింటి అన్నములు కుడువ మరచితి మారదినా
పట్టింటి పుట్టములు నాకు నందీమ మాయమ్మ
. . . . . . . . . . . . . . . . . . .
అత్త యింటిలో యేగి ఎరుగురాను నీయమ్మా '

అని వదినను తల్లిగా భావించి తన కష్టములను చెప్పుకొనడంలో ఆ వదినమరదళ్ళ మధ్య అనురాగ బంధమెంత దృఢమైనదో వ్యక్తమవుతుంది. (హాస్యమ్మకథ)

అటుపై అడపడుచులు కాదుకదా, అన్నం పెట్టేందుకు కూడా మనసురాని వదినలుంటారనడానికి ముత్యాలమ్మ గాథే ఉదాహరణగా చెప్పవచ్చు. చెడి పుట్టింటికి వచ్చిన ఆడపడుచును అన్యాయమైనా మాటాడకుండా అన్నం పెట్టమని అడిగినా కనీసం ధాన్యం కూడా పెట్టకుండా పంపేస్తారు.

నల్ల తంగాల్ పుట్టింటికి రావటం, మొదటినుంచి దూషించిన వదిన మూలంగా అంతులేని బాధలు పడటం మూలంగానే పాముల్యం చాలుతాయింది. తంగాల్ పాతివ్రత్యమహిమకు వల్ల తలుపు తెరుచుకొని, ఇంట్లో అడుగిడుతుంది. పిల్లలు ఆకలి బాధకు తాళలేక పండ్లూ ఫలాలు తీసుకోగా, అవి రాలుగాని, వారికి పండెండు వర్షముల పాతమురికి రాగులను, పంటకై పిల్లల పాత్రను, వంట చెరుకుగా ఆరని వెట్టు నిచ్చి' పరిహసించిన కఠినురాలు మరదలి. (నల్లతంగాల్ కథ)

3.7 <u>సవతి తల్లి:</u>

తండ్రి మరొక భార్య పినతల్లి. (సవతి తల్లి). తెలుగునాట తేనెపలుకులాగా కౄరురాలుగా జానపద గేయగాథల్లో చిత్రింపబడింది. చపల చిత్తురాలైన సవతి తల్లుల కారణంగా సారంగధరుని వంటి అమాయకులు ఎందరో బలైనారు.

పావురం కోసం పినతల్లి చిత్రాంగి మేడకు వెళ్ళిన సారంగధరుని మోహించి కౌగిలి కోరుకుంటుంది. సారంగధరుడు అంగీకరించడు. చిత్రాంగి –

' గాజులచేతను వాదుల గాయములగునట్లు
చేరుకొని రక్తంబు ధారలుగ గార
కనుగొనలంత ముదిరి కాదు దేవక వంటి
కన్నీరు వరదలై కారంగ మురియు
మాపి యమ్మునుండి పేర దీసి తా ధరియించి'

వేటనుండి తిరిగి వచ్చిన భర్తతో సారంగధరుడు అత్యాచారం చేశాడని చెప్తుంది. చిత్రాంగి కపటం ఎరుగని రాజు అమాయకుడైన సారంగధరుని శిక్షిస్తాడు. (సారంగధర చరిత్ర-పదము)

సవతి పిల్లలను సరిగా పోషించక పోవడమేగాక, వారిని సవతి తల్లి నానా హింసలు పెడ్తుంది. అసలు వారి ఉనికే సహించదు. వారిని ఎలాగైనా చంపడానికి ప్రయత్నిస్తుంది. మా గోదావరి జిల్లాకి చెందినవారు మాణిక్యాంబని సవతి బిడ్డను ఇంతింతనరాని కష్టాలు పెడ్తుంది. ఉదయం నుండి అన్నం పెట్టకుండా, పిల్లలు పడిన పిండితిప్పి పేర్లు తెమ్మంటుంది. దాహానికి విషం కలిపిన పాలు వారికిస్తుంది. గదిలో బంధించి మిరపకాయల కారు పెడ్తుంది. పాడుగుడిలో తామ్రదండాలు బంధించి ఇడి అన్నపానీయాలు లేక ఎక్కువరోజులు బాలలు. మనోరయిన భూలక్ష్మి దేవమ్మ రక్షించడం కోసం ఒక అద్భుత విషయం. ఇలా భూలక్ష్మి దేవమ్మ పిల్లలను అష్టకష్టాల పాలు చేయడంతో మాణిక్యాంబతో మూర్తీభవించిన సవతి తల్లి తన క్రూరత్వం ప్రదర్శిస్తుంది. 'బాలనాగమ్మ కథ'

సూర్యమ్మ అన్న మోకాపు గ్రామాలకు వెళుతూ చెల్లెలిని, తల్లిని బిడ్డను వేడుకతో వెంటతీసుకుంటారు. దాసమ్మ ఉండదు. పండదు. వెంటదానికి మనసురాని సవతి తల్లి దీవిస్తుందా? అత్త వారింటికి వెళుతూ సూర్యమ్మ చిన్నమ్మకు పాదాభివందనం చేసి దీవించమంటుంది. 'మీరు వెళ్లేచోటుకు నీ పెనిమిటి వెంటన్న కాలము చేసినట్లు యెదురుగా కబుర్లు వచ్చి చెప్తాను'

నీముత్తి మోక్షము పండ ముసుములో యున్న సూర్యా
నీబంగారు మురుగులకు గాజులు కొట్టేను సూర్యా
నీ గింత పేరులకు తెంపేను సూర్యా
నీ పట్టు చీరలకు గాజులు వెరెతెను ఓలాల
నీ ముండ చీరలని యెదురంతు తాను సూర్యా
ముండమోతదాని యెంచేదుతాడి చిన్నమ్మ '

పై గేయభాగంలో క్రూరురాలైన సవతితల్లి అమానుషత్వం ప్రత్యక్షమౌతుంది. 'సూర్యమ్మ కథ'

౩.౮ <u>పోలేరి పోలేరము:</u>

పోలేరి పోలేరము ఒక యిల్లాలో పుట్టి, చిన్నప్పటినుండి కలిసి మెలిసి పెరగడంతో వారి మధ్య మమకారానురాగాలు ఎక్కువగా ఉంటాయి. ఆడపిల్లలు పెళ్ళైయి పరాయి పోతున్నా ఏ దరుజ అభిమానం పెక్కువరకు కంటాలం నిలిచి ఉంటుంది. సహాస్రముమ అత్త దాలమ్మ కాలు కంకణమని, మేము కంకణ మేని ఓలుకున్నదని తెలిసి, సహాస్రముమ పూడాలికి పెంటనే బయలుదేరి వస్తారు పోలేరము. (సహాస్రముమ్మ కథ)

అత్తింటి నుండి వచ్చిన పిల్లలను తన భార్య అభ్యాయముతో ఆదరించాలను కుంటాడు. ఓ అన్న గారైనా పిల్లలను పరాభవించిన భార్యను చంపడానికి కూడా వెనుకాడడు.

చెలి పుట్టింటికి వచ్చిన వడ్లతంగాలను ఆదరించక అవమానించి యిల్లు వదిలిపొమ్మంటున్నది వడ్లతంటి భార్య. పరుగుపొరుగు వారి ద్వారా విషయం తెలుసుకున్న వడ్లతంటి భార్యను

'తంగకుభోంగములు తలి చేసినావు యని
చిగపట్టి యీడ్చి కాపేటనుండి కత్తితో
నాలుక ఒక్కటి ముక్కలి నాగముల్లె పందటితో
కాప్పు ఒడినాడు గొంతుమ వదలి పెళ్ళె
మానగుల్లము చెప్పి కాప్పు తలలెల్ల
గాలిక చెప్పినవి కాళ్లంటి పెకల్లె'

పేదే పేదే తిప్పి, సున్నము కాల్వలో కాల్చి చంపుతాడు. భార్యపోలేక భార్య పరి వారాప్ప మాస్తపండలి వదలాయుండి చంపేస్తారు. దీనిపల్లి వడ్లతంటి పిల్లలే పెళ్ళివైగం

అనురాగమెంతటితో అడిగొంటనమ్మ. ॥ వల్లి తంగాళ్ కథ ॥

సోదరులు లోభులుగా మారే ఆదరణ తగ్గించుకున్నది. తల్లి దండ్రుల తర్వాత ఆడపిల్ల బాధ్యత సోదరులపైనే ఉంటుంది. ముచ్చాళ్ళి పసికందు సహాయమ్మను పెంచి, వివాహం చేసి, ఘనమైన పరివారంతో అత్తింటికి పోగనంపి, బాధ్యత నెరవేర్చిన సోదరుడు రామన్న. ॥సహాయమ్మ కథ॥

శ్లో॥ నీ లోభులైన వల్లి తంగాళు నీవు
ఎల్లప్పుడు పంటలుండు పొలమయిన దేశమును
వెదకి బోయి నీవు వివాహము చేయుమున్నావ' అని తండ్రి అప్పగించిన

పిల్లల బాధ్యతను నెరవేర్చినవాడు వల్లితంబి. ॥వల్లితంగాళ్ కథ॥

మొట్టమొదట ఎంత సుఖంగా ఉన్నా, పుట్టింటిపై మమకారం స్త్రీకి తగ్గక పోవడానికి తల్లి దండ్రులు, సోదరుల అభిమానమే కారణం. మొట్టమొదట పిల్లలు కష్ట దశలో ఉన్నప్పుడు సోదరులు ఆదుకోవడం, పరిపాటి. అందుకే వల్లితంగాళ్ ఒకరింటికి పోరాడి భర్త వారించినా 'రాజైన మారాయన్న రాజ్యములు దండగాన్ - రాజైన మారాయన్న పద్ద రాజ్యమేలేదు' అని పిల్లలతో పుట్టింటికి వస్తుంది. ॥వల్లితంగాళ్ కథ॥

వివాహమయిన పిల్లలు పుట్టింటి ఆదరణ ఎందు వరకంతో తమకు తం వంపులుగా భావిస్తారు అన్నలు. లక్ష్మమ్మ భర్త భాగం దాని యిల్లు మరిగి, లక్ష్మమ్మను అలక్ష్యం చేస్తాడు. తనతో మాట్లాడక ఎడపోవడానికి కారణమేమిటని భర్త పాదాల మీద పడి అడిగిన లక్ష్మమ్మను నింద చెప్పి కొట్టాడు వెంకయ్య. భార్య ఈ విషయం సోదరులకు తెల్పుతుందేమోనని వెరసి తన ఊరికి వెళ్ళిపోతాడు. లక్ష్మమ్మ సోదరులు బావమరిదిని వెతికి, బెదరావ పుణ్యారాయుడిని తెల్పుకొనమన్న -

' మా తాత మహారాజాయుడున్నప్పుడయినా గాదు
తీసియిమ్మనియుట్ల కొంచమ్మయినా
అరక్షణము నిన్ను విడరాదు తల్లి
పదిమంది ఏకంచుకున్నమందు
మాకు తలవంపు తెచ్చితివమ్మయినా '

అని చెల్లెలను అత్తింటికి సాగనంపుతారు. (లక్ష్మమ్మ కథ)

చెల్లెంటే మమతానురాగాలు కురిపించి, అభిమానించే అన్నలే, చెల్లెలు అపకీర్తి తెస్తుందని తెలిస్తే ప్రాణాలు తీయడానికి వెనుకాడరు. సంకమ్మకురవతి తన రాయని తోట పట్టాదం వల్ల గర్భం దాలుస్తుంది. ఇది గమనించిన వదినలు సంకమ్మను అనుమానించి అన్నలకు చెప్తారు. చెల్లెలు అపకీర్తి తెచ్చిందని తలంచి, సంకమ్మను యాత్రకని తీసుకొనిపోయి అన్నలు చంపేస్తారు. (సంకమ్మ కథ)

౩.౨ <u>వదిన - మరదలు:</u>

భర్త తమ్ముడు మరిది. మరదలు వదినను తల్లి సమానంగా భావిస్తారు. వారికి కష్ట సమయాల్లో సహాయం చేస్తారు. కామమ్మ భర్తతోబాటు సహగమనం చేస్తానంటుంది. 'అమ్మ వారితో అమ్మ వారితోకామమ్మా

మేము మాయన్న భాగాలు యిమ్మనిచ్చే కామమ్మా
నిన్ను మాయన్నలవల్లు మానిరాముటే కామమ్మా
అన్న చస్తానికి నేనెను కాదువా కామమ్మా '

అని వదినను వారించటానికి ప్రయత్నిస్తారు.

' పసుపు కుంకుమాతోక పుట్టినోగేను నిమురిడి
పదియేండ్లు బ్రతికి నా పదక మాకేమా గుండావ' అని

గుండానికి అనుమతేకాం వెతుకూ మరిది రోజున్నను సహాయంగా తీసుకెళ్తుంది కామమ్మ. (కామమ్మ కథ)

సూర్యమ్మకు తన తల్లి ఇచ్చే ఆహారం చూసి, ఆమెకు తానుగా పాలు తెచ్చి యిస్తూ తల్లికి ఆదరించి మాటలు పలికేవాడు మరిది అప్పన్న. అప్పన్న రావడం పోవడం చూసిన రామమ్మ –

' మీ వదిన సూర్యని నే మరగి యయ్యావా అప్పన్న
ఆ పడుచు కాంత నే మరగి యయ్యావా అప్పన్న'

అని నిందిస్తుంది. ఆ మాటలు విన్న అప్పన్న కోపంతో తల్లిని కొట్టడంతో అప్పన్నకు వదినపైగల నిష్కల్మష ప్రేమను వ్యక్త మౌతుంది. ।సూర్యమ్మ కథ।

తన భర్త కంటె మరిది ఉన్నతంగా ఇతరులను ప్రేమించే మనస్తత్వం కొందరు వదినల కుంటుంది. కామిరెడ్డి మల్లన్న రాజ్యమేలు తుండగా, తమ భర్తలు వ్యవసాయం చేయడం, పాంచాలిక వదినలు అయ్యారు' తమ నిందారోపణ మనమూ వారి మీద మోపుదాము' అని కుట్రపన్ని పెద్ద వదిన మాణిక్యమ్మ సమయం చూసి, సారంగధర కథలో చి చిత్రాంగి పాత్ర నిర్వహించి మల్లన్నను ఊరువెడలమని స్తారు[1]. ।కామిరెడ్డి మల్లన్న కథ।

ఇంటమ్మ భర్త కాలం చేసాడు. ఆమె మరిది నాగిరెడ్డి కడకు వచ్చి

' నాకాంగుపట్టుమున్నది
నాలో భోగము చేయుమున్నది
నన్నుగూడి రాజ్యము ఏలుమున్నది'

అందుకు నాగప్ప 'వదినవంగా తల్లితోడుమానవంబు' అన్నాడు[2] ।మొదటిమేతో నాగిరెడ్డి కథ।

---

1. తెలుగు జానపద గేయవాఙ్మయము, బి. రామరాజు, పు. 345.
2. తెలుగు జానపద గేయగాథలు, నాయని కృష్ణకుమారి, పు. 124.

3.10 <u>పెద్దమ్మ:</u>

పెదనాన్న భార్య పెద్దమ్మ. తల్లిదండ్రులు లేకపోతే పెద్దమ్మ, పెదనాన్న పెంచుతారు. కామమ్మ తల్లిదండ్రులు కరువు కాలంలో చనిపోతే కామమ్మను పెత్తండ్రి రామన్న, పెత్తల్లి వెంకమ్మ ప్రేమగా పెంచి, ఆ వివాహం చేస్తారు. (కామమ్మ కథ).

అమ్మ అక్కకూడా పెద్దమ్మే. వర్ధిరాజు యేడు దినాల పసివాడుగా ఉన్నపుడు బాలనాగమ్మను మాయలఫకీరు నాగలోకానికి తీసుకెళతాడు. పెదతల్లులు వర్ధిరాజును పెంచి, బడికి పంపించి, చదువు సంధ్యలు సాముగరిడీలు నేర్పిస్తారు.
(బాలనాగమ్మ కథ)

3.11 <u>మేనత్త:</u>

తండ్రి సోదరి మేనత్త. తల్లి తర్వాత తల్లి లా సమానంగా పిల్లను పెంచుతుంది. రత్నమరాజు తన చెల్లెలు శివగంగను మహాదేవునికి వివాహం నాడు ఇచ్చినమాట ప్రకారం తన ముగ్గురు పుత్రులను మేనత్తకప్పగిస్తాడు. వారి ముగ్గురికి మూడుగరిడీలు కట్టించి సకల విద్యాప్రవీణులుగా చేస్తుంది ఆమె.

చినతండ్రికి సహాయంగా రాయసింహాకుమారుడు యుద్ధానికి వెళ్ళనని, మేనత్తను దీవించమంటాడు. ఆ మాటవినగానే 'పండిన కొరఘనము పాలితం చేయగలదా'

సకలసంపన్నుడైన ఆ బాలుడను
కార్యమమృతి ఎరుగరు సుమతులు గారు
గురాలు బాల కుమారరాజకుమారయోధులు
ఏమీ ఎరుగని వారు యుద్ధమెట్లు చేయుదురయ్యా'

రాయసింహాకుని గెలిచి కంఠం కట్టిన వారెవ్వరూ లేరని వారించడంతో మేనత్తతో తల్లి

మనసును వ్యతిరేకిస్తున్నది. ( అంతో దేవత కథ )

అన్నను బ్రతిమాలుతూ అయినా మేనకోడలి, తన యింటి కోడలుగా చేసుకోవాలంది మనస్సు. తల్లిని కోల్పోయిన మేనకోడలిపై అధిక ప్రేమను కనబరుస్తుంది. దాలమ్మ సూర్యమ్మను -

'నాలోకే బుద్దొచ్చు నాముద్దుల కోడలా
అరచేతుల్లోయున్న ఓ మమ్మురందు కోడలా
అంబరాముండేటి ఉయ్యాల గిన్నె కోడలా
పంజరా ముండేటి రామచిలుకా కోడలా
ఎ కోల మీరుండేటి వయ్యారిమగువా నా కోడలా'

అని ప్రేమగా పెంచుతుంది. మేనకోడలును ఏ పనీ చెయ్యనివ్వదు. సూర్యమ్మ ఆ కోడలితో కలిసి పనులు చేయనీకుంది.

'ఇద్దరు కొడుకులు కొండ కోనలుగా సూర్యని
పెరిగిం చాలి చేసుకొన్నది కాదమ్మ
పేరు బిందెలు పట్టి నీళ్ళ తెచ్చుకుంది సూర్యని
పెరిగిం బిందెలు లాగుకున్నాదిగా దాలమ్మ'

అంత అమాయకంగా మాటకారుండి మేనకోడలుగా ఉండి ఇప్పుడు కోడలైన సూర్యమ్మను దాలమ్మ. (సూర్యమ్మ కథ)

3.12 <u>అవ్వ:</u>

పెద్దవాళ్ళ కార్యం చేయనీయకపోవడం పెద్దలను పూజా అడగడం పరిపాటి. రోగము వచ్చి తన కొడుకును నైరు నుండి పోటీయమని సదాశివుడ్ని కోరుకుంది. సైదరాబాదుకు 'పోదునా ఎవ్వరొచ్చునో' అని అవ్వ తంతరమ్మను పూజా అడుగుతాడు.

' ఎంత కష్టమైనాను కాదుగా నీకు
కొండదాసి పనులను
దాసినిన్నుం పడుతాని మాత్ర
గళ్లం కాదవి తాలి గాంతుకొత్త'

అని సదాశివరెడ్డికి సైరాన్ని మాటిస్తుంది అవ్వ. : సదాశివరెడ్డి కథ :

3.13 ఐరుగూ వారుగూ:

ఐరుగూ, వారుగూ కష్టాల్లో ఉన్నప్పుడు ఒకరినొకరు సహాయం చేసుకుంటుంటారు. వల్లకంగాలను పడిన, అన్నాపేయరాలిక్కత, అనూచింది, ఎల్లు వదలు తమెల్లు వేస్తుంది. కాని ఐరుగూ, వారుగూ వారు వల్లకంగాలను –

' సహజంయుమిత్రదము పాలుపంచి యుమిత్రదము
బిడ్డలతో మీకు యుండి మానాయింయిరొద్దుమమ్మా'

అని అహ్వానయంలో అహ్వానిస్తారు. కాని వల్లకంగాల్ –

' వారుగింటి వీరు మేము వాండికతో తాగమమ్మా
అన్నుతో మీరు మానివదంతయు చెప్పవలె'

అని ఆ తర్వాత దాటిపెట్టుంది. వల్లకంటి యింటికి వచ్చి కొల్లలు పిసయం ఐరుగు వారుగును పిలిపించగా, వారు మనూయింటికాలి ఒడిన అలంకు –

' వచ్చినటి మాటికిడు మూడు తలుపులు
అలలు తాగుటకు అంటి తీరును
ఐదటి తీర్చుకొనుటకు వచ్చినట్లు తిరును
తెంపురాని సమలంత పాను వీడుబార్య'

అని విన్నవిస్తారు. : వల్లకంగాల్ కథ :

3.14 ఈ విధంగా స్త్రీకి కుటుంబ సభ్యులతో గల సంబంధ బాంధవ్యాలను విపులార్థం వర్ణమయ్యాయి తెలుగు సామెతలు.

ఈ ప్రకరణంలోని ముఖ్యాంశాలు: స్త్రీకి మాతృత్వం ఎనలేని సంపద. తల్లికి సంతానంపైగల ప్రేమ అపారమైంది. అపూర్వమైంది. సవతి తల్లి క్రూరత్వానికి మారుపేరు.

దాంపత్యధర్మాలు ఒకరినొకరు అర్థం చేసుకోవాలి. అన్యోన్య ప్రేమానురాగాలతో సంసారం సక్రమంగా సాగాలి. భార్యకు భర్త దైవం. సవతుల సంబంధం కయ్యాలకు సంకటం. భర్తకు గండరగోళం.

అత్తాకోడళ్ల మధ్య సామరస్యం అరుదు. అత్తగారి ఆరళ్లకంతులేదు. అత్తగారి ఆ పోరుగాక ఆడబిడ్డపోరు, ఆ కోడండ్ల కుతంత్రాలు సామాన్యులు కోడలికి గోరుముద్దలై ఉంటే వాళ్లు.

ఆడపడుచులకు పుట్టిల్లు ప్రియమైంది. తల్లిదండ్రులు, సోదరులు తనపై ఆదరణ అనుభవిస్తుంది. ప్రేమించుతుంది. వదిన ఆడపడుచును గౌరవిస్తుంది.

వదిన మరదుల సంబంధం తల్లి-కుమారుల సంబంధం. వదిన, పెద్దక్క పెద్దమ్మ తల్లి తర్వాత తల్లివంటివారు.

స్త్రీ సాంఘిక జీవితానికి సంబంధించిన మతం, ఆచార వ్యవహారాలు, విశ్వాసాలు, విద్య, కళలు, మొదలైనవి తర్వాతి ప్రకరణంలో పరిశీలించబడతాయి.

. .

# విధవ ప్రకరణం

## ౮. తెలుగు జానపదగేయ గాథలు - సంఘంలో స్త్రీ స్థానం

౮.౦ 'సమాజ మంటే సంప్రదాయాలు, ఆచారాలు, ధర్మాలు, విధానాలు ఉన్న వ్యవస్థ. ఇది మానవ ప్రవర్తనను, స్వాతంత్ర్యను, అదుపులో ఉంచుతుంది. నిరంతరం పరివర్తన చెందడం దీని స్వభావం. ఇట్టి వ్యవస్థ సమూహం '.' సాముదాయికమైన సంబంధ జాలకం, అభిప్రాయ సామరస్యమున్న వ్యక్తులు ఒకరినొకరు గుర్తించి కలిసి మెలసి పనిచేయువార్ని సమాజమంటారు'[1] అని మైకేల్ మెకైవర్, ఎస్.హెచ్.పేజ్ల అనే సామాజిక శాస్త్రజ్ఞుల నిర్వచనం.

సంఘం అంటే కేవలం మానవ సమూహం కాదు. శారీరకంగాను, మానసికంగాను, సమాన ధర్మాలు గల వ్యక్తుల సముదాయం సంఘం. సంఘంలోని

---

1. Society - An Introductory Analysis, Macivar and Page.
సమాజశాస్త్రము - ప్రాథమిక సూత్రాలు అనే గ్రంథంలో ఉటంకితం.

మనుష్యులు పరస్పరాశ్రయులు. సంఘంలోని మనుష్యులు ఆర్థికంగా, సాంఘికంగా సాంస్కృతికంగా తమమధ్య ఒక సంబంధాన్ని నిర్ణయించుకొని ఐకమత్యంతో జీవిస్తారు. 'పరస్పరాశ్రయులై తమ పద్ధతి ననుసరించుచూ స్థిరసంబంధముతో జీవించెడు వ్యక్తుల సమూహము సమాజ'[1] మని ఎల్లొండ రఘుమారెడ్డిగారు నిర్వచించారు.

ప్రతి సంఘానికి ఒక సంస్కృతి ఉంటుంది. సంఘానికి సంస్కృతికి విడదీయరాని సంబంధముంటుంది. ఒక సంఘం నుంచి, మరో సంఘాన్ని వేరు పరిచేది ఆ సంఘ సంస్కృతే.

కుటుంబం సూక్ష్మపరిధిలోని సంఘం లాంటిది. ఒక కుటుంబంలోని మనుష్యులంతా పరస్పరాశ్రయులై ఉంటారు. స్త్రీలు, పురుషుల సహాయం వల్ల, పురుషులు స్త్రీల సహాయం వల్ల, పరిపూర్ణత్వం పొందుతారు. కుటుంబానికి వర్తిస్తున్న సూత్రమే విశాలమైన పరిధిలో సంఘానికి కూడా వర్తిస్తుంది.

సంఘంలో స్త్రీకి గల స్థానం జానపదగేయగాథల్లో వ్యక్తీకరింపబడిన విధాన్ని పరిశీలించడము ఈ ప్రకరణ లక్ష్యం.

౫.౧ 'త్రిగుణాత్మకమైన ప్రకృతియే స్త్రీ. స్త్రీ శబ్దంలో సకార, తకార, రకారాలున్నాయి. సకారం సత్వగుణానికి, తకారం తమోగుణానికి, రకారం రజోగుణానికి చిహ్నాలు. సత్వగుణలక్షణమైన మృదుత్వం, అణకువ, సహనశీలతను తమోగుణ లక్షణాలైన సిగ్గు, భయం, మందత్వం స్త్రీలలో ఎక్కువగా ఉంటాయి. రజోగుణలక్షణాలైన ధైర్యం, సాహసం, స్వతంత్రతలు సూక్ష్మరూపంగా ఉంటాయి'[2].

---

౧. పల్లెపదాలలో ప్రజాజీవనము - ఎల్లొండ రఘుమారెడ్డి, పు. ౧౧౭.
౨. యువార్త భారతి, ఆగష్టు, ౪, ౧౯౭౬.

స్త్రీ సహజంగా శక్తి స్వరూపిణి. పురుషునితో స్త్రీలో కూడా సాహసం, సామర్థ్యం, సాత్త్వికత్వం, సూక్ష్మ జ్ఞానం, నివురుగప్పిన నిప్పు వలె ఉంటాయి. సమయం వచ్చినప్పుడు తనలో ఉన్న మహాశక్తిని ప్రదర్శిస్తుంది. వీర రాజమ్మ కేవలం సంసార స్త్రీ. తనను రాణివాసాన పెట్టుకున్న అత్తమామలంటానే సాహసం కూడా లేని యున్నారు. తన మానానికి భంగం వాటిల్లినప్పుడు తనలోని సుకుమార స్త్రీత్వాన్ని వెనుకకు నెట్టి, వీరత్వాన్ని ప్రదర్శించింది. దొంగలను కసిమసంగి, వీరనారీమణిగా వెలుగొందింది.

5.2 స్త్రీ పురుషునికి ధర్మపురుషార్థ నిర్వహణలో సతిగా, అర్థపురుషార్థ నిర్వహణలో గృహిణిగా, కామపురుషార్థ నిర్వహణలో జాయగ సహకరిస్తుంది. స్త్రీ గృహరాజ్యానికి రాణి. గృహంలో ఏ విధమైన ఆటుపోట్లు లేకుండా, సక్రమంగా శాంతియుతంగా ఆనందదాయకంగా ఉండడానికి స్త్రీ శాయశక్తులా కృషి చేస్తుంది. భర్తే దైవంగా భావించి, పతికి అన్ని విషయాల్లో అనుకూలవతిగా వర్తిస్తుంది. ఇలాంటి సద్గుణాలరాశి అయిన స్త్రీ సందర్భాన్ని బట్టి సంఘంలో గౌరవాగౌరవాలకు గురవు తుంటుంది.

5.3 సంఘంలో స్త్రీకి మగవానికున్నంత గౌరవం, స్వేచ్ఛ, అధికారం లేవు. పురుషుని ఆశ్రయం, అదుపాజ్ఞలలో ఉన్నప్పుడే స్త్రీ జీవితం బంగారు బాట. స్త్రీ గడప దాటితే రక్షణ లేదు. కడగండ్ల పాలవుతుంది. మగవారి కామాంధకారానికి బలవుతుంది. ఇందుకు వీరరాజమ్మ, ఎరుకల సాంబారి జీవితాలే ప్రత్యక్ష సాక్ష్యాలు.

ఇంటినుంచి అత్తవారి వెళ్లగొట్టబడిన వీరరాజమ్మ దైవదుర్విపాకం వల్ల దొంగల పాలపడుతుంది. వారంతా ఆమెను మానభంగం చేయబోతారు. 'మానభంగం పొందలేక నా తండ్రి, నన్ను అర్పించేను' అని కన్నీరుకారుకునే దొంగలకర్పించింది.

వారితో పోరాడి, తాను మరణిస్తుంది. x వీరరాజమ్మ కథ x

ఎరుక చెప్పడానికి ఒంటరిగా వెళ్తున్న నాంచారి రక్షకాడుకు చేత బలవంతం చేయబడుతుంది. సమయస్ఫూర్తితో తప్పించుకొంటుంది. కాని భర్త నాంచారిని అనుమానించి చంపేస్తాడు. x ఎరుకల నాంచారి కథ x

ఇలాంటి పరిస్థితుల్లో 'ఆడది పుట్టుకంటె అడవిలో మానై పుట్టడం మేలని' తలచి విలాపపడి తలవంచడం కంటె 'నేను స్త్రీనైపుట్టి ఉంటే స్త్రీ తనకు అవమానము అనుకునే పురుషుడి భావానికి వ్యతిరేకంగా, విప్లవం లేవదీసేవాణ్ణి' అన్న గాంధీజీ వాక్యాలు స్త్రీ హృదయాంతరాళాల్లోంచి అగ్నిజ్వాలలై ప్రజ్వరిల్లాలి.

స్త్రీకి శీలమే ప్రాణం. పగవాని చెరలో ఉండికాని, పుట్టినదాది అడవులు పర్వతాలు తిరిగి, అష్టకష్టాలు పడి, ముళ్లు చేసిన స్త్రీ, ఎంతటి పతివ్రత, పతితాంకిత జీవన అయినా కూడా సంఘం పరీక్షకు నిలబెడ్తుంది. రామాయణంలో సీతాదేవిని శీలపరీక్ష చేయమంటుంది. లేకుంటే భర్త పరిగ్రహించడు. ఇందుకు బాలనాగమ్మ, సుందరి వృత్తాంతాలు నిదర్శనాలు.

బాలవర్ధిరాజు, బాలనాగమ్మను ఫకీరు చెరనుంచి విముక్తురాల్ని గావిస్తాడు. కార్యవర్ధిరాజు 'మా తల్లి బాలనాగమ్మ ఫకీరు చేతుల్లో వశమును పెట్టకనే దాని నేను ఏం నమ్మగలను. అంత బాలుడు కడవిల లాటి మాని ఆరు వేలి ఉంగరమును తల్లిని చేయమంటాడు. బాలనాగమ్మ ఆ పరీక్షకు నిలుస్తుంది. కాని కార్యవర్ధిరాజు ఫకీరువెంట ఉండి 'పెట్టకిందయులు ఎన్ని చేసినా భర్తకుమరులు ఎన్ని చేసినా' అని ఆ పరీక్షను తిరస్కరిస్తాడు. అప్పుడు బాలనాగమ్మ భగభగ మండే గుండంలో దూకి, కట్టిన కోక కాలకుండా, పెట్టిన కుంకుమ చెదరకుండా, దేహం బొబ్బలెక్కకుండా బయటికి వచ్చి శీలవతిగా నిలుస్తుంది. 'మాతల్లివని నేను నమ్ముతిని నాయనా' అని

అని బాలనాగమ్మను కారణవర్మరాజు పరిగ్రహిస్తాడు. (బాలనాగమ్మ కథ).

ఎన్నో తీర్థాలు తిరిగి, పుణ్య క్షేత్రాలు వెళ్ళి, సుందరి తన భర్త పామును మానవుడిగా మార్చుకొని తిరిగి వచ్చిన కోడలి మామ ' [illegible] [illegible], ' కలదేవమ్ముల్లో తెలిగా వదిలి

మమ్మతోబ్బిన రాజు మగువ నీవుగాక

ఆ రాజుకైనా యుద్ధమిచ్చితివి గాన

నీమాటెల్లను నిజముగా నమ్మెద ' అంటాడు. సుందరి

గగనమాడిన ప్రార్థిస్తుంది. ఆకాశవాణి జరిగిన సంగతి వెల్లడించి, సుందరి నిర్దోషి అని నిరూపిస్తుంది. (ధర్మాంగద చరిత్ర – పాముపాట).

5.4 సంఘంలో స్త్రీ భార్యగా, తల్లిగా, అత్తగా, సోదరిగా, సవతిగా, అనేకవిధముగా చాలా రకరకములైన పాత్రలను నిర్వహిస్తూ ఉంటుంది.

పురుషుడు పూర్ణత్వం పొందటానికి స్త్రీ సహాయం కావాలి. అందు వల్లనే భార్యను అర్ధాంగి అంటారు. సృష్టి, స్థితి, లయ కారులైన త్రిమూర్తులకి స్త్రీ సహకారం అవసరమవుతుంది. బ్రహ్మ భారతిని ముఖమందుంచుకోవడం, శివుడు అర్ధ శరీరాన్ని గౌరికివ్వడం, విష్ణువు ఎదమీద లక్ష్మిదేవిని నుంచుకోవడం వల్ల స్త్రీకి గల ఉదాత్తస్థానం అభివ్యక్తమవుతుంది. (మాచోలమ్మ కథ)

స్త్రీ జీవితంలో అత్యధిక ప్రాధాన్యం కలభాగం దాంపత్య జీవితం. భార్య గానే స్త్రీకి [illegible] సంఘంలో గౌరవాదరణలున్నాయి. పవిత్రత, బాధ్యత కలిగి ఉంది.

5.5 స్త్రీ కులాంతర వివాహం చేసుకోవటాన్ని సంఘం గర్హిస్తుంది. కులవ్యవస్థ పాతుకొన్న సంఘంలో కులాంతర వివాహం చేసుకొంటే ఆ కుటుంబం

మర్యాదాతిక్రమణలకుంటా, వారిని కులం నుంచి వెలివేస్తారు. ఈ విషయాన్ని -

' అలా మద్యేకళ్ళ పాటింగేసుకొన్న । మర్యాదాతమగాన్న వదురిల్లి నిన్ను
వెలిసేయు మన కాలాటి కాటి మహాపెద్దది । వెలివేయుట్టా మనకులమంతగూడి।
వెలివేయుట్టరంకాక కులమంత కూడుకొని । తప్పులెన్నెందుకే తగాదిదనేమి'

x గంగావివాహము x.

అనే గేయగాథాభావాలు సుస్పష్టపరుస్తున్నాయి. భర్త మరణిస్తే భార్య మళ్ళీ వివాహమాడడం సంఘంలో అనీతిగా పరిగణిస్తారు. ఈ విషయాన్ని -

' నీతి కారణమా గుణము కారణమా దొరసాని
కులము కాక కారణమా గుణము కారణమా దొరసాని
మారుమనువు పెండ్లి మాయింటిదొ దొరసాని'

అన్న గేయకథాభాగం వ్యక్తపరుస్తుంది. x కామమ్మ కథ x

౬.౯ గొడ్రాలికి స్త్రీలోకంలో కేకాక, సంఘంలో కూడా గౌరవాదరాలు లేవు. గొడ్రాలితనం స్త్రీకి తీరని దుఃఖాన్ని కల్గిస్తుంది. బిడ్డలు లేని స్త్రీని గొడ్రాలు అని సంఘం దూషిస్తుంటుంది. స్త్రీ ఎంత సుందరి అయినా సుకుమారి అయినా, విద్యావతి అయినా గొడ్రాలి తనం ఆమె జీవితానికి మాయని మచ్చ. పిల్లలు కాని లేని యింటిని యిరుగుపొరుగువారు 'దీపంబు లేనిల్లు ఎట్లుండునో పినయమ్మ వందువిడులేని అకాశమట్లు మాయమ్మ । తామరపువ్వులు లేని చెరువట్లు మాయమ్మ । పెద్దలు లేనట్టి యిల్లెట్లు ఉండెనోయమ్మా । సదుసమములేని యజ్ఞవ యిల్లుండు మారమ్మ । బిడ్డలు లేని యిల్లు అట్లుండునో మాయమ్మ' x వీరరాజమ్మ కథ x అని పరిహసిస్తారు.

బిడ్డలు లేనిందు భిక్షం కూడా పెట్టరు. ఈ విషయాన్ని 'క్షేత్రపాల

' క్షేత్రపాల పుత్రస్య గతిరాస్త్రియనుచు । వేదములు నుడువును నమనీ తల్లి

చిత్తశుద్ధిలేని శిక్షమందగరాదు । గతులు దూరమౌను కలుషముల్ పాదు
చిత్తశుద్ధి యుంట శిక్షపట్టునదు । మార్గాడి జంగంబు మంచి పాటియుగా '
:గంగామహాభాగము: అనే గేయకథాభాగం వక్షి వరుస్తుంది.

౬.౭ స్త్రీకి రూపం ముఖ్యమైనది. రూపవతి అయిన స్త్రీని లోకం పూజిస్తుంది. కన్యక సుందరి పార్వతీపాత్రుడయినాలు. అత్తింటికి వచ్చిన సుందరిని కవతాపుర జనులు చూచి -

' తలాలి సుందరము యెవ్వరెరుగముగా । తల్లిదండ్రుల్లు దిద్దిలెక్కవల్లు
యూళాలవాందర్లమంబాందుమంచె । ముల్ల కసుందరిని మొదట పేరుం
విన వారెంత నిర్భయులు పర్లంపతరమా । పెరుకవ్వమిగుల చేటుగా
మున్నని తల రూపరేఖలిపుడు చూడగను । తల వెలితపంగార వెంపుగా
బూడంగయుకులకయినను కామతరుల బాడపూపు పుదం యూళాల

. . . . . . . . . . . . . . . . . .

అంత చక్కని బొంయిమెయియుంట మండినను కలిబిందుకుందును మరి వారికా '
ఎన్నాబిన్నతిత్తినా జక అలాంటి సుందరిని చూడలేదని అత్యర్యపోలేరు. :ధర్మాంగద చరిత్ర - హాముపాట :

౬.౮ అత్తగారి పాత్ర మహాంతే స్త్రీని సంఘం అంత మంచిదిగా చిత్రించదు కదు. అత్తగారు మామను, కొడుకును తప్పు సిరాల్లదులు చేస్తుందని కోడలికి నమ్మం. అత్తింటి గయ్యాళి తనానికి మారుపేరని, కోడలిని నానాహింసలు పెడ్తుందని గ్రామం సంఘంలో ఉంది.

' మామ వారికి చెప్పి మామవారికి వాళు మరియూద తీయము కురిమిడుముంతు,
అత్తమును తాంతంబు తిత్తి ఏ మొత్తన కందంయిలాలు కలికింకిమదు '

: ధర్మాంగద చరిత్ర - హాముపాట :

' అత్తమంచిదికాదు అరక్లు పెట్టు ' అనే గేయశకలాభాగాలు పై విషయానికు సాక్ష్యాలు. అందుకే సంఘంలో ' అత్తలేని కోడలుత్తమురాలు, కోడలు లేనత్త గుణవంతురాలు ' అన్న సామెత పర్యాయంగా నిలిచి పోయింది.

౮.౯ సవతి తల్లి పాత్ర మరొక స్త్రీకి కూడా సంఘంలో గౌరవం తక్కువ. సవతి తల్లి అనగానే భర్త మొదటి భార్య పిల్లను సరిగా చూడదనీ, కష్టాలు పెడుతుందనీ, భావిస్తారు. సవతి తల్లి కంటే ' పత్తిద్ద మారైన కన్నతల్లే ' మేలని తలుస్తారు.

' మారుమెండ్లి అడుతాకూరాలు । మారు తల్లి ఎగోళ్లిగ వస్తుంది
బిడ్డలకైన అన్నము పెట్టదు । పిల్లలకైన నీళ్లు పోయ్యదుము
పత్తిద్ద మారైన కన్నతల్లి మేలు । మారుతల్లికి కన్నతల్లేమేలు '

(బాలనాగమ్మ కథ) అనే గేయశకలా భాగం పై భావాన్ని సమర్థిస్తుంది.

౮.10 సవతి పాత్రకు సంఘంలో మంచి స్థానం లేదు. భార్యపోయిన పురుషునికి తన కూతురినివ్వడానికి ఏ తల్లీ ఒప్పుకోదు. ఎన్ని సంపదలున్నా సవతి ఇత్తుకు దొంగతనం వంటిదనీ, దొప్పకింద పెరి చెల్లొగ్గిన రీతి గా ఉంటుందనీ భావిస్తారు. ఇందుకు ' ఎన్ని భాగ్యములున్న ఎన్ని సౌఖ్యములున్న । సవతి మీద ఇత్తుకు ఇవ్వగాదు పదివేలు గలిగిన పదిలక్షలుండిన ।సవతి మీదను ఇత్తుకు ఇవ్వకూడనమ్మ ఉన్న నదుని వద్ద నాలు బిడ్డలు ।। ఎందుకు మూలాలు యేరాలిత్తుకుకు దొప్పకిందను పెరి చెల్లొగ్గిన రీతి ....' (గంగా వివాహము) అనే గేయశకలా భాగం సాక్ష్యం.

౮.11 సంఘంలో స్త్రీ విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం కాని, విద్యావతి అయిన స్త్రీని విశిష్టంగా పరిగణించడంగాని, సంఘంలో ఉన్నట్లు కనిపించదు. గేయగాథల్లో

పతి. రెండు ఏళ్ళ మాత్రం ఆడపిల్లలకు విద్యాభ్యాసం చేయించవచ్చు చెప్పబడింది.

' కులశీలములు కలిగి సద్బుద్ధి కలిగి మానవులున్ను విదుసుసంధ్యలు కలిగి సత్ప్రవర్తి కన్యను ఎందుకొని నే పెండ్లి చేసుకొందును ' నివేదరాజన్న కథ. ఆవే గంధ కథాభాగాన్ని బట్టి విద్యావతి అయిన కన్యకు ప్రాధాన్యమిస్తున్నట్లు చెప్పవచ్చు. విద్యావసరాన్ని గుర్తిస్తున్నట్లు చెప్పవచ్చు.

5.12 జానపద సంఘంలో స్త్రీలు స్వాతంత్ర్యానికి దూరంలో పెరిగేరు. స్వేచ్ఛను అనుభవించలేరు. బాల్యంలో తల్లిదండ్రులచేత, యౌవనంలో భర్త చేత, వృద్ధాప్యంలో కొడుకు చేత ఏలింపబడేవారు. బాల్యవివాహాలు అమలులో ఉండేవి కాబట్టి, స్త్రీ విద్యకు అంత ప్రాముఖ్యమివ్వలేరు. మధ్య తరగతి స్త్రీలు యింటి పనులలో ఎక్కువ కాలాన్ని గడిపేవారు. ఉన్నత కుటుంబాల స్త్రీలు రాణివాసంలో జీవించేవారు. అందువల్ల వారికి విద్యాభ్యాసం చేసే అవకాశంగాని, అవసరం గాని ఉండేవి కాదు.

ఈ విధంగా సంఘంలో స్త్రీని గౌరవించడం, అగౌరవించడం వివిధ సందర్భాలపై ఆధారపడి ఉంది. భార్య, తల్లి, సంతానవతి, ముత్తైదువ అయిన స్త్రీలు సంఘంలో గౌరవ పాత్రులౌతున్నారు. గాడాలు, అత్త, సవతి తల్లి, సవతి పాత్ర పోషిస్తున్న స్త్రీలకు గౌరవాదరణలు తక్కువగా ఉన్నాయి.

# ఉపసంహారం

# ఉ ప సం హా రం

తెలుగు జానపద సాహిత్యంలో జానపదగేయగాథలు ఒక ముఖ్య విభాగం. గేయగాథలు జానపద జీవితానికి ప్రతీకలు.

జానపద గేయగాథలు ఆధారంగా స్త్రీ స్వరూప స్వభావాలు, స్త్రీకి కుటుంబ సభ్యులతో ఉండే సంబంధ బాంధవ్యాలు, స్త్రీ సాంస్కృతిక జీవితానికి సంబంధించిన మత, సాంఘిక పరిస్థితులు, ఆచారాలు, విశ్వాసాలు మొదలైనవాటిని సంఘంలో స్త్రీ కివ్వబడిన స్థానాన్ని గూర్చి వివిధ ప్రకరణాల్లో విశ్లేషించడం జరిగింది.

స్త్రీ రూపానికి ప్రాధాన్యముంది. అందమైన కన్యకు వివాహానికి అడ్డులేదు. ఒకోసారి ఆ అందమే స్త్రీకి కష్టాలకు అనర్థాలకు దారి తీస్తుంది. వస్త్ర ధారణ, ఆభరణాలు, అలంకరణ స్త్రీ స్వరూపానికి సంబంధించినవి. చీర, రవిక, స్త్రీల వస్త్రాలు. పట్టుచీరలు ఉత్సవాల్లో శుభసందర్భాల్లో ధరిస్తారు. స్త్రీలు పువ్వులతో నేసిన రంగు రంగుల చీరలు ధరించడానికి ఇష్టపడతారు. అద్దాలు, పూసలు పొదిగించిన రవికలంటే స్త్రీలకు మక్కువ. కళాత్మకమైన, చీరలమీద, రవికలమీద, వివిధవస్తువుల మీద జానపద స్త్రీలకున్న అభిరుచిని బట్టి, వారి కళాహృదయం వ్యక్తమౌతుంది.

జానపద స్త్రీలకు ఆభరణాలంటే ఎంతో ప్రియం. శిరసునుండి కాలిపాదం వరకూ ధరిస్తారు. నగలు బంగారుతో చేయబడి రత్నాలు, ముత్యాలు, పగడాలు కెంపులు మొదలైనవి పొదుగబడి ఉంటాయి. సూర్యవంక, చంద్రవంక, పాపిట గొలుసులు, శిరోభూషణాల్లో ముఖ్యమైనవి. పుడక, నత్తు, ముక్కర నాసాభరణాలు చెవులకు కమ్మలు, బవిరి రేకలు, బావిలీలు, కుంచెల కుప్పెలు, ధరించేవారు. కంఠాభరణాల్లో చంద్రహారాలు, ముత్యాలహారాలు, పచ్చపూసపేర్లు, గుండ్లపేరులు,

గింక వేరులు, ఐవ్వసరం, ఒడ్డికలు , నాను ముఖ్యమైనవి. నడుముకు ఒడ్డాణం ధరిస్తారు. కడియాలు, కంకణాలు, గాజులు, గారుములు, మురుగులు హస్తాభరణాలు. పాదాభరణాలు వెండి తో చేయబడి ఉంటాయి. కడియాలు, గొలుసులు, గజ్జెలు, అందెలు, మువ్వలు పాదాభరణాలు. పాదాంగుళ్ళకు మెట్టెలు, పిల్లెండ్లు, పరిణీతనార్థులు ధరిస్తారు. జడ, కొప్పు, కేశాలంకరణలో రకాలు. బొట్టు, కాటుక, పసుపు , గంధం, ఇత్యాది అలంకరణ సామగ్రి.

స్త్రీ అక్షరంలో ఉన్న 'స 'కార, 'త' కార, 'ర' కారాల్లో సత్వ, రజో, తమో గుణాలను ప్రదర్శించేటట్టు వరుసక్రమంలో ఇమిడి ఉంది. స్త్రీ గృహిణిగా త్యాగం, శాంతం, మృదుత్వం, ఓర్పు, వినయవిధేయతలు, దయాదాక్షిణ్యాలు మొదలైన ఉత్తమమైన గుణసంపన్నురాలు. ఇలాంటి సత్వగుణసంపన్నురాలైన స్త్రీ కూడా అవసరమైతే తనలోని సుకుమార్యమైన స్త్రీత్వాన్ని వెనుకకు నెట్టి వీరాన్ని ప్రదర్శిస్తుంది. అవమానాన్ని భరించలేని ఆత్మాభిమాని. యుక్తిగా పట్టుదల సాహసం కల్గి, తాను కోరిన వరున్ని చేపట్టింది. అత్త అనుమాన పిశాచి, ఆరళ్ళుపెట్టడం లో ఆరితేరింది. సవతులు, ఆడపడుచులు రాజ్యసంపాదనకు ప్రతీకలు. సవతితల్లి క్రూరత్వానికి ప్రతినిధి. వదిన అభిమాన పుట్ట. ఆడపిల్ల ఆపేక్ష హృదయము.

ప్రతిమా మహిళకూ మాతృత్వం ఎనలేని సంపద. సంతానం కోసం అనేక బాధలు పడుతుంది. తల్లిగా స్త్రీకి కుటుంబంలో ప్రాధాన్యమున్నది. ఆమె బిడ్డల్ని లాలించే, పాలించే మాతృమూర్తి. తల్లికి బిడ్డలపై ప్రేమ అనంతం. పిల్లలెంతమున్న కాలం ప్రతి తల్లి హృదయము ఆరాటపడుతుంది. స్త్రీ ఆదర్శగృహిణి. భర్తకు అనుకూల, అనుకూలత కల్గి సంసారాన్ని సహాయమందిస్తుంది. ఆమెకు భర్త దైవం. పాతివ్రత్యాచరణంలో అగ్రగణ్య. పతిసేవ ప్రాణముకు పరమార్థంగా భావిస్తుంది.

అత్తా కోడళ్ళ సంబంధం పులి మేక సంబంధం. అత్తా కోడళ్ళు కలిసిమెలిసి ఉండటం అరుదు. తన అభిప్రాయాలకనుగుణంగా లేని కోడలిపట్ల సహనంలేదు. అత్తింట్లో కోడలుకు ఎటువంటి స్వాతంత్ర్యములేదు. కోడలికి పుట్టింటిపై పుట్టెడు మమకారం. కోడలుగా తన బాధ్యత నెరింగి ఈ కుటుంబ సుఖానికోసం అత్త అవస్థలు భరించిన సహన శీలి.

సవతుల సంబంధం కయ్యాలకు సంకేతం. సవతుకు గండరగోళం. ఇంటికోడండ్ల మధ్య తారతమ్యాలుంటున్నవి. అత్త ఒక కోడలిని ప్రేమగా చూస్తుంది. మిగిలిన వారు సహించలేరు. కోడలికి ఆడబిడ్డంటే 'అర్థమొగుడు'. తల్లితో వీరి తందాన తాన పలుకుతుంది. వదిన మరదుల్లైన ఆడపడుచుల్లైన మాతృప్రేమను కల్గి ఉంది. ఆడపడుచును అగౌరవించినవారు లేరు. వదిన తల్లి పిల్లలను సరిగా ఎదిగించదు. అసలు వారి ఉనికినే సహించదు.

అన్నా చెల్లెళ్ళ మధ్య అన్యోన్యానురాగం ఉంది. చెల్లెలు కష్టపడటం అన్నలు సహించలేరు. పెద్దమ్మ, తల్లిలేని బిడ్డలను ఆదరించిన అమృత హృదయ.

ప్రజల సంస్కృతిని ప్రతిబింబించే మరొక అభివ్యక్తులలో జానపదగేయ కథాగేయాలు ప్రధానమైనవి. జానపదులలో వైష్ణవ, శైవ మతాలు వ్యాప్తిలో ఉన్నాయి. అంకమ్మ, తాళమ్మ, గంగానమ్మ, పోలమ్మ, మహాలమ్మ, మొదలైన గ్రామదేవతలకు ప్రాధాన్యమున్నది. గ్రామదేవతలు అనుగ్రహంకోసం మొక్కులు తీర్చుడు బలులు, నైవేద్యాలు అర్పించి ఉత్సవాలు జరుపుతుంటారు. మానవత్వం నుండి దైవత్వాన్ని పొందిన కామమ్మ, సహ్యసమ్మ, లక్ష్మమ్మ, ఎరుకలసాని వంటి పేరంటాండ్రు కూడా గ్రామదేవతల సమాన ప్రతిపత్తిగల దేవతలుగా ప్రజలచేత పూజలందుకొంటున్నారు.

పుట్టుక మొదలు మరణం వరకూ జరిగే కార్యకలాపాల్లో వివిధ ఆచారాలు జానపదులు తు.చ. తప్పక పాటిస్తున్నారు. జ్యోతిష్ శాస్త్రం మీద, శకునాలు, కలలు, ఎరుక మీద, జానపదుల్లో నమ్మకం ఎక్కువగా ఉంది. ప్రయాణం అయ్యేటప్పుడు తుమ్మటం, బల్లి పలకడం, పిల్లి, ఖాళీకుండ కావడి, ఒంటి మాలవాడు, ఒంటి బ్రాహ్మణుడు ఎదురురావడం అపశకునంగా భావిస్తారు. చెడ్డకలలు వస్తే దుష్ట ఫలితాలు కలుగుతాయని వారి నమ్మకం. జానపదుల జీవితం పై మంత్ర తంత్రాల ప్రాబల్యమెక్కువ. మంత్ర తంత్రాల సహాయంతో గాంధారి పని కార్యసాఫల్యత పొందేవారు. స్త్రీ విద్యకు ప్రాధాన్యం లేదు. కొందరు స్త్రీలకు సంగీతం, నృత్యం, చిత్రలేఖనం లో ప్రవేశ ముంది.

సంఘంలో స్త్రీని గౌరవించడం, అగౌరవించడం వివిధ సందర్భాల్లో ఆధార పడి ఉంది. భార్య, తల్లి, సంతానవతి, ముత్తైదువ అయిన స్త్రీలు సంఘంలో గౌరవ పాత్ర అవుతున్నారు. గొడ్రాలు, అత్త, సవతి తల్లి, సవతిపాత్ర వహించే స్త్రీలకు గౌరవాదరణలు తక్కువగా ఉన్నాయి.

జానపద సాహిత్యం మన జాతీయ సంపద. జానపద సాహిత్యంలో ముఖ్యవిభాగమైన కథాగేయాలు దేశ సంస్కృతిని పట్టియిచ్చే జాతీయ చిహ్నాలు. " సర్వజనాకర్షణ శక్తి, వంశ సంతాన శక్తి, చిరకాలానువర్తి ధారణశక్తి కథా గేయాలకుండే మహోత్తమలక్షణాలు "[1] .అందువల్ల కథాగేయాలను సేకరించి, పరిశోధించి వాటిని సాంఘిక ప్రయోజనాలకోసం తగినట్లుగా ఉపయోగించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

---

1. జానపద సాహిత్యము - వీరగాథలు. డా.తంగిరాల వెంకట సుబ్బారావు, పు.79.

# అనుబంధం

## పరిశీలించిన గేయగాథలు

జానపదగేయగాథలు - సాంఘిక చరిత్ర : డా॥ బి.రామరాజు.
అనుముల బ్రహ్మారెడ్డి కథ : డా॥ నాయని కృష్ణకుమారి,
కాటమ్మ కథ ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ,
ఎరుకల నాంచారి కథ-౧ : హైదరాబాదు. గ్రంథం నుండి గ్రహించినవి.
వల్లెపాటుమాద్రి కథ :
పర్వతాల మల్లారెడ్డి కథ :
మాల పురాణము :
మాచాంబరమ్మ కథ :
రామునీతాళయుద్ధము : అంకాళదేవతకథ :
రేణుక పెళ్లి :
విష్ణువవతారము :
శ్రీ బాంగారి వివాహము :
సదాశివ రెడ్డి కథ :
ఎరుకల నాంచారి కథ- ౧ : కొండా శంకరయ్య, సికిందరాబాదు, ౧౯౬౩.
ఎరుకల నాంచారి కథ-౨ : సేకరణ: టి.జి.ఆర్.ప్రసాద్.
కమ్మవారి పటి - పలనాటిరాజుకథ : వి.వి.కృష్ణాబుక్ డిపో, మదరాసు.
కామమ్మ కథ : వి.వి.కృష్ణాబుక్ డిపో, మదరాసు.
కాంభోజరాజు కథ : ఎస్.వి.గోపాల్ అండ్ కో., మదరాసు, ౧౯౬౧.
కుమార రాముని కథ : ఎడిటర్: ఎమ్.వెంకటరమణయ్య,
మదరాసు, ౧౯౬౨.
గంగావివాహము : వి.వి.కృష్ణాబుక్ డిపో, మదరాసు.
గాంధారి కథ : ?
చిన్నమ్మ కథ : వి.వి.కృష్ణాబుక్ డిపో, మదరాసు.

## II


చిన్నమ్మ కథ. ౦ : సేకరణ: టి.జి.ఆర్.పఘార్.

ధర్మాంగద చరిత్ర - పాముపాట : వి.వి.కృష్ణానాయక్ డు., మద్రాసు.

నల్ల తంగాళ్ కథ : ఎస్.వి.గోపాల్ అండ్ కో. మద్రాసు.

సర్వారాయకథ : శ్రీగురుగుహ విలాస ముద్రాక్షరశాల, చెన్నపట్నం, 1907.

బాలనాగమ్మ కథ : వి.వి.కృష్ణానాయక్ డు., మద్రాసు.

బాలరాజు కథ : సేకరణ: టి.జి.ఆర్.పఘార్.

శ్రీ లక్ష్మమ్మ కథ (లక్ష్మమ్మకథ) : వి.వి.కృష్ణానాయక్ డు., మద్రాసు.

వీర రాజమ్మ కథ : సత్యనారాయణ ప్రింటింగ్ వర్క్ హౌస్, రాజమండ్రి.

శ్రీయయాతిరాజు చరిత్ర - పదము : కర్రా అప్పయ్య అండ్ సన్స్.

సాక్షమ్మ కథ : వి.వి.కృష్ణానాయక్ డు., మద్రాసు.

సంజమ్మ కథ : సేకరణ: టి.జి.ఆర్. పఘార్.

సారంగధర చరిత్ర - పదము : ఆర్.వెంకటరావు అండ్ సన్స్, విజయనగరము.


• •• •

## ఉపయుక్త గ్రంథాలు - వ్యాసాలు


ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి 1981 ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఖండవల్లి బాలేందు శేఖరం, బాలసరస్వతి బుక్ డిపో, కర్నూలు.

జానపద కళాసంపద ప్రథమ సంపుటము I 1978 ఆచార్య తూమాటి దోణప్ప, వెర్మలా పబ్లికేషన్స్, విశాఖపట్నం-3.

జానపద సాహిత్య స్వరూపం 1976 డా॥ ఆర్వియస్ సుందరం, జానపద విజ్ఞాన సమితి, బెంగుళూరు.

జానపదవిజ్ఞాన వ్యాసావళి 1980 డా॥ టి.యస్.మోహన్, శ్రీనివాసా పబ్లికేషన్స్, ముంయుమూరు.

జానపద సాహిత్యము-వీరగాథలు 1975 డా॥ తంగిరాల వెంకటసుబ్బారావు, ప్రపంచ తెలుగు మహాసభల సందర్భముగా ప్రచురితం, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, హైదరాబాదు.

తెలుగు జానపద గేయగాథలు 1977 డా॥ నాయని కృష్ణకుమారి, నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు.

తెలుగు జానపద గేయసాహిత్యము. ద్వి.ము. 1978 డా॥ బి.రామరాజు, జానపద విజ్ఞాన ప్రచురణలు, హైదరాబాదు.

తెలుగు జానపద సాహిత్యము పురాణగాథలు 1979 రావి ప్రేమలత, అముద్రిత సిద్ధాంతవ్యాసం, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాదు.

తెలుగు వీరగాథాకవిత్వము 1966 డా॥ తంగిరాల వెంకటసుబ్బారావు, అముద్రిత సిద్ధాంతవ్యాసం, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి.

తెలుగు సామెతలు - సాంఘిక జీవితం : అధ్యయనం : 1979-1980 — డా॥ పాపిరెడ్డి నరసింహారెడ్డి,

తెలుగు సామెతలలో స్త్రీ పాత్ర 1982 — బి.శాంత,
ఎం.ఫిల్., డిగ్రీకోసం సమర్పించిన సిద్ధాంత వ్యాసం. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం,
తిరుపతి.

తెలుగు - కన్నడ జానపద గేయాలు 1979 — డా॥ ఆర్వియస్ సుందరం.
జానపద విజ్ఞాన భారతి, మైసూరు.

పల్లె పదాలలో సంఘజీవనము 1978 — డా॥ యెల్దండ రఘుమారెడ్డి.
గురుకుల విద్యాపీఠ ప్రచురణలు,
యెల్దండి, పాలమూరు జిల్లా.

పెళ్ళి మంత్రాల బండారము — వెనిగళ్ల సుబ్బారావు.
సరస్వతి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి.

మనుస్మృతిః — వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.
శ్రీరామముద్రాక్షరాలయం.

మహాభారతము - మహిళ — డా॥ వెంకట రమణమ్మ.ఎం.ఏ., ఎం.ఫిల్.,
భారతి ప్రింటింగ్ ప్రెస్, హిందూపురం.

యుగ యుగాల భారతీయమహిళ 1977 — బి.వరలక్ష్మి.
విజ్ఞానదర్శిని ప్రచురణ, హైదరాబాదు.

సమాజ శాస్త్రము - ప్రాథమికసూత్రాలు 1971 — తెలుగు అకాడమీ, హైదరాబాదు.

The Village Gods of South India. 1976 — White Head ( 2nd edition )

శ్రీ వివేకానంద సంపూర్ణ గ్రంథావళి.సం.2,పు.28 — శ్రీరామకృష్ణ మఠము,
మద్రాసు.

హిందువుల పండుగలు -
పర్వములు 1980 తిరుమల రామచంద్ర,
ఆంధ్రసరస్వతి బుక్ డిపో, మద్రాసు.

<u>నిఘంటువులు:</u>

ఆంధ్ర శబ్ద రత్నాకరము 1969 బి. సీతారామాచార్యులు.

నిఘంటువు తెలుగు-ఇంగ్లీషు సి.పి. బ్రౌన్.

<u>వ్యాసాలు:</u>

పరిశీలన - వ్యాస సంకలనము 1977 డా॥ నాయని కృష్ణ కుమారి.

పల్లెపదాలు - స్త్రీలపాటలు శ్రీ కొత్తపల్లి రంగారావు.

గృహలక్ష్మి ఆగష్టు 1941

యదార్థభారతి ఆగష్టు 1970

స్త్రీల కథాగేయములు కృష్ణ శ్రీ

భారతి జూన్ 1958

. . .

GIFT REGISTER
S. No [illegible]